# పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము

మూడవ పాఠము

## సంఘములో

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........................................ 1
నిబంధన కృప ........................................ 3
పాత నిబంధన ........................................ 4
క్రొత్త నిబంధన ........................................ 8
లేఖనము ........................................ 11
ప్రేరణ ........................................ 11
సందేశము ........................................ 14
ఉద్దేశ్యము ........................................ 17
నిబంధన సమాజము ........................................ 17
దేవుని దయ ........................................ 19
మానవ స్వామిభక్తి ........................................ 21
పరిణామాలు ........................................ 24
ఆత్మీయ వరములు ........................................ 25
ఉద్దేశ్యము ........................................ 26
లేఖనములో చరిత్ర ........................................ 28
ప్రస్తుత ఉపయోగము ........................................ 32
ముగింపు ........................................ 35



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము

**మూడవ పాఠము**

సంఘములో

## ఉపోద్ఘాతము

సిలువవేయబడుటకు ముందు ప్రభువైన యేసు తన శిష్యులతో గడిపిన చివరి రాత్రివేళ, ఆయన వారితో అనేక విషయములను గూర్చి మాట్లాడాడు. భవిష్యత్తు కొరకు — అనగా ఆయన పట్టబడుట మరియు మరణము కొరకు మాత్రమేగాక, ఆయన పరలోకమునకు ఆరోహణమగునప్పుడు జరుగు సంగతుల కొరకు కూడా — వారిని సిద్ధపరచుట ఆయన కలిగియుండిన ముఖ్య లక్ష్యములలో ఒకటైయున్నది. మరియు ఆయన వెళ్లిపోయిన తరువాత వారు బాగుంటారు అని చెప్పిన విషయము అత్యంత అద్భుతమైన విషయములలో ఒకటైయున్నది. మీరు యేసుతో ముఖాముఖిగా మాట్లాడుచున్నప్పుడు ఆయన మీతో ఈ మాటను చెప్పుటను మీరు ఊహించుకోగలరా? ఇది చాలా హాస్యాస్పదముగ వినిపిస్తుంది కదా? దీనికి కారణము మీరు వినునంత వరకే హాస్యాస్పదముగా వినిపిస్తుంది. ప్రభువైన యేసు వెళ్లిపోయిన తరువాత, దేవుని పరిశుద్ధాత్మ వారి యొద్దకు వస్తాడు. క్రీస్తు సంఘమును స్థాపించుటలో వారి భూమికలను పోషించుటలో ఆత్మ వారికి సహాయము చేస్తాడు. మరియు లోకమందంతటా దేవుని రాజ్యమును నిర్మించుటకు ఆయన సంఘమును బలపరుస్తాడు.

*పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము* అను మన పాఠ్యక్రమములో ఇది మూడవ పాఠము. దీనికి "సంఘములో" అను శీర్షికనిచ్చాము, ఎందుకంటే దేవుని నిబంధనా ప్రజల సమాజము లోపల పరిశుద్ధాత్మ కార్యము మీద మనము దృష్టి నిలుపబోతున్నాము.

మునుపటి పాఠములో, సార్వత్రికముగా లోకములో పరిశుద్ధాత్మ చేయు దైవకృత కార్యమును మనము విశదీకరించాము. అబ్రాహాము దినములకు ముందు, దేవుడు ఇదే విధముగా మానవులందరితో వ్యవహరించాడు. అయితే ఈ పాఠములో, మానవాళిలోని ఒక భాగములో ఆయన చేసిన దైవకృత కార్యమును మనము చూద్దాము. అబ్రాహాముతో ఆరంభించి, దేవుడు ఒక విశేషమైన ప్రజల సమూహముతో ఒక ప్రత్యేకమైన అనుబంధములోనికి ప్రవేశించాడు. మరియు ఈ అనుబంధమును నియంత్రించుటకు ఆయన ఒక నిబంధనను సృజించాడు. అబ్రాహాము మొదలు, దేవుడు ఎల్లప్పుడూ విశేషమైన నిబంధనా జనులను కలిగియుండినాడు. మరియు మనము ఈ నిబంధనా జనులను "సంఘము" అని పిలుస్తాము.

క్రొత్త నిబంధన సంఘమును గూర్చి చాలామందికి తెలుసు. అనేక ఆధునిక అనువాదములు దీనిని ప్రతిబింబించకపోయినప్పటికీ, లేఖనము ప్రాచీన ఇశ్రాయేలును కూడా — అనగా అబ్రాహాము వారసులు — "సంఘము" అని పిలుస్తుంది. పాత నిబంధన యొక్క గ్రీకు అనువాదమైన సెప్టుజెంట్, ఇశ్రాయేలు యొక్క "కూడిక"ను లేక "సమూహము"ను వర్ణించుటకు *ఎక్లేసియ* (ἐκκλησία) అను గ్రీకు పదమును



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉపయోగిస్తుంది. ఇదే పదము క్రొత్త నిబంధనలో సాధారణముగా "సంఘము" అని అనువదించబడింది. ద్వితీ. 9:10, మరియు 31:30; న్యాయాధి. 20:2; 1 రాజులు 8:14; మరియు కీర్తనలు 22:22, 25 వంటి చోట్ల సెప్టుజెంట్ ఈ పదమును ఇశ్రాయేలునకు పేరుగా ఉపయోగిస్తుంది. క్రొత్త నిబంధన కూడా అపొ. 7:28లో ఇశ్రాయేలు దేశమును *ఎక్లేసియ* అని పిలుస్తుంది. మరియు 1 పేతురు 2:9లో పేతురు సంఘమును వర్ణించిన విధానమును వినండి:

> అయితే మీరు...ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు (1 పేతురు 2:9).

క్రొత్త నిబంధన సంఘమును గూర్చి మాట్లాడుతూ, ఇశ్రాయేలు దేశమునకు ఇవ్వబడిన అనేక పాత నిబంధన పేర్లను ఉపయోగించి దానిని పిలచుచున్నాడు.

నిర్గమ. 19:6లో మనము చదువునట్లు, దేవుడు ఇశ్రాయేలును "యాజకరూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని" పిలిచాడు. ద్వితీ. 7:6లో, ఇశ్రాయేలు "దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత జనము,...దేవుడైన యెహోవా...స్వకీయజనముగా ఏర్పరచుకొనిన" జనము అని సంబోధించబడింది. మరియు యెషయా 62:12లో మనము ఇలా చదువుతాము, "పరిశుద్ధప్రజలనియు యెహోవా విమోచించిన వారనియు వారికి పేరు పెట్టబడును." ఇశ్రాయేలు యొక్క పాత నిబంధన పేర్లను ఉపయోగించి పేతురు క్రొత్త నిబంధన సంఘమును సంబోధించినప్పుడు, ఈ రెండు గుంపులు ఒకే కొనసాగు నిబంధన ప్రజలైయున్నారు అని అతడు సూచించాడు.

> సంఘము క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా సృజించబడింది అని కొందరు విశ్వాసులు ఆలోచిస్తారు... అయితే సంఘము పాత నిబంధన సంఘము యొక్క కొనసాగింపైయున్నది అనునది సరియైన భావన అయ్యున్నది. దేవుడు పాత నిబంధనలో అబ్రాహామును మరియు అతని ప్రజలను పిలచాడు, మరియు పాత నిబంధనలో వారు యెహోవా జనులైయున్నారు, వారు పాత నిబంధన సంఘమైయున్నారు. మరియు ఇదే సంఘము మన దినములలో వ్యాపించబడియున్నది, మరియు యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడ వరకు కొనసాగుతుంది.
>
> — డా. రియాద్ ఖాస్సిస్, అనువాదము

అవును, పాత మరియు క్రొత్త నిబంధనలలో దేవుని ప్రజల సమాజముల మధ్య భిన్నత్వములు ఉన్నాయి. అయితే వారి మధ్య ఉన్న కొనసాగింపు పరిశుద్ధాత్మ కార్యమును అర్థము చేసుకొనుటలో మనకు

సహాయము చేస్తుంది. రెండు నిబంధనలలో, మరియు ఆ తరువాత చరిత్రలో, దేవుని నిబంధనా ప్రజల మధ్య ఆత్మ యొక్క కార్యము మిగిలిన సృష్టి అంతటిలో ఆత్మ కార్యమును మించినదిగా ఉన్నది. కాబట్టి, ఈ పాఠములో, మనము "సంఘము" అను పదమును ఉపయోగించునప్పుడు, మనము పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన నిబంధనా సమాజములను రెంటిని మనస్సులో ఉంచుకుంటాము.

సంఘములో పరిశుద్ధాత్మ యొక్క దైవకృత కార్యమును మనము మూడు భాగములలో విభజించుదాము. మొదటిగా, మనము ఆయన నిబంధన కృపను చూద్దాము. రెండవదిగా, మనము ఆయన ఇచ్చిన లేఖనము అను దైవకృతమును చూద్దాము. మరియు మూడవదిగా, మనము ఆత్మీయ వరములను గూర్చి చర్చిద్దాము. ముందుగా పరిశుద్ధాత్మ యొక్క నిబంధన కృపను చూద్దాము.

## నిబంధన కృప

పాత మరియు క్రొత్త నిబంధనలు రెంటిలో, ఆయన సంఘముతో దేవుని యొక్క అనుబంధమును లేఖనము నిబంధన అని పిలుస్తుంది. "నిబంధన" అను పదము హెబ్రీ పదమైన *బెరిత్* (בְּרִית), నుండి మరియు గ్రీకు పదమైన *డియతెకె* (διαθήκη) నుండి అనువదించబడుతుంది. ప్రాచీన లోకము అంతర్జాతీయ ఒప్పందములను వర్ణించుటకు ఇవే పదములను ఉపయోగించేది. విశేషముగా, తన ప్రజలతో దేవుని యొక్క నిబంధనా అనుబంధము మహా చక్రవర్తులు లేక సుజరెన్లు మరియు వారిని సేవించిన సామంత రాజ్యముల మధ్య జరిగిన ప్రాచీన ఒప్పందములను పోలియున్నది.

ప్రాచీన సుజరెన్-సామంత ఒప్పందములలో సాధారణంగా మూడు లక్షణములు ఉండేవి: అవి సామంత రాజు పట్ల చక్రవర్తి యొక్క దయను వ్యక్తపరిచేవి. తన సామంత నుండి చక్రవర్తి ఆశించిన స్వామిభక్తిని అవి నిర్వచించేవి. మరియు సామంత చూపు స్వామిభక్తి లేక స్వామిద్రోహము వలన కలుగు పరిణామాలను అవి వివరించేవి. మరియు ఈ ఒప్పందములు, లేక నిబంధనలు అనేక తరముల పాటు కొనసాగినవి, తద్వారా సామంతల యొక్క వారసులు చక్రవర్తి యొక్క వారసులను సేవించుట కొనసాగించేవారు. ఇదే విధముగా, దేవుని నిబంధనలు తన ప్రజల పట్ల ఆయన చూపు దయను నమోదు చేసేవి, వారు ఆయనకు చూపవలసిన స్వామిభక్తిని వివరించేవి, మరియు విధేయత లేక అవిధేయత వలన కలుగు పరిణామాలను వర్ణించేవి.

మన మునుపటి పాఠములో, లోకములో పరిశుద్ధాత్మ కార్యములో సాధారణ కృప భాగమైయున్నది అని మనము ప్రస్తావించాము. సాధారణ కృప అనగా సమస్త మానవాళికి మంచితనమును మరియు జీవమును ఇచ్చు ఆత్మ కార్యమైయున్నది — ఇది ఒక రకమైన సామాన్య దయాకృతము. అయితే సంఘముతో దేవుడు చేసిన నిబంధనలో మరి ఎక్కువ దయ ఉన్నది, మరియు సాధారణ కృపను మించిన

మంచితనమును మరియు జీవమును కలిగిస్తుంది. మరియు దీనిలో మిగిలిన మానవాళి పొందుకొనిన దానికంటే ఉన్నతమైన సహనము, ఓర్పు మరియు కనికరము ఉన్నాయి. సంఘములో ఉన్న ప్రతి వ్యక్తి, రక్షింపబడు విశ్వాసమును కలిగియున్నా లేకపోయినా ఇది వారికి వర్తిస్తుంది.

> దేవుడు ప్రతి ఒక్కరిని ఒకే విధముగా చూస్తాడు అనునది నేడు మన సంస్కృతిలో మనము కలిగియున్న ఒక సామాన్య ఆలోచన లేక నమ్మకమైయున్నది. అయితే దేవుడు తన నిబంధనా ప్రజలకు మిగిలిన లోకమంతటి కంటే ఎక్కువ ఆశీర్వాదమును మరియు ఎక్కువ కృపను అనుగ్రహిస్తాడు అని క్రొత్త నిబంధనలో మనము చూస్తామని నా ఆలోచన. అంటే ఆయన అందరినీ పట్టించుకోడు అని దీని అర్థము కాదు. అలాగే ఏదో ఒక విధముగా ఆయన కృప అందరికీ వర్తించదు అని కూడా దీని అర్థము కాదు. కాని ఆయన పిల్లల విషయానికి వచ్చే సరికి, వారికి కొంత విశేషత ఉన్నదని నా అభిప్రాయము. మరియు ఇది మనలను ఆశ్చర్యపరచకూడదు. భూలోక తండ్రి తన వీధిలో ఉన్న ఇతర పిల్లలను ప్రేమించగలడు, కాని ఇతరుల కంటే అతడు తన సొంత పిల్లలను ఎక్కువ ప్రేమిస్తాడు మరియు వారిని గూర్చి ఎక్కువ శ్రద్ధ వహిస్తాడు. కాబట్టి, క్రొత్త నిబంధనలో ఇదే విషయమును మనము చూస్తామని నా అభిప్రాయము, మరియు దేవుడు తన సొంత జనుల మీద మరి ఉన్నతమైన ఆశీర్వాదమును, మరి గొప్ప ప్రేమను, ప్రోత్సాహమును మరియు మద్దతును కుమ్మరిస్తాడు మరియు ఇది స్వాభావికమైన విషయము. తనను తాను "తండ్రి" అని పిలచుకొను దేవునిలో మనము ఇదే చూడగోరుచున్నాము అని మనము అర్థము చేసుకోవాలి.
>
> — డా. డాన్ లఖీఖ్

ఆత్మ యొక్క నిబంధన కృపా కార్యమును మనము ముందుగా పాత నిబంధనలోని సంఘము మీద దృష్టి పెట్టి పరిగణిద్దాము, మరియు తరువాత క్రొత్త నిబంధనలోని సంఘము మీద దృష్టిపెట్టి చూద్దాము. నిబంధన కృపకు పాత నిబంధన వ్యక్తీకరణములతో ఆరంభిద్దాము.

## పాత నిబంధన

అబ్రాహాము, మోషే మరియు దావీదు దినములలో దేవుడు ఇశ్రాయేలు దేశమంతటికి విస్తరించు నిబంధనలను చేశాడు. ఆదికాండము 15, 17లో అబ్రాహామును నిబంధన అనుబంధములోనికి పిలచినప్పుడు ఆయన ఇశ్రాయేలును ఒక విశేషమైన దేశముగా సృజించాడు. అబ్రాహాము వారసులు వాగ్దాన

దేశమును స్వాధీనము చేసుకుంటారని, మరియు వారు భూమి మీద సమస్త దేశములను పాలిస్తారు అని ఈ నిబంధన కృపతో వాగ్దానము చేసింది. రోమా 4:13లో పౌలు వ్రాసినట్లుగా:

> **అతడు లోకమునకు వారసుడగునను వాగ్దానము అబ్రాహామునకైనను అతని సంతానమునకైనను...నీతి మూలము గానే కలిగెను (రోమా. 4:13).**

అంతేగాక, అబ్రాహాము ఈ వాగ్దానమును దేవుని కృప ద్వారా పొందుకున్నాడు, మరియు ఈ కృపను అబ్రాహాము విశ్వాసము ద్వారా పొందుకున్నాడు. రోమా. 4:16లో మనము చదువునట్లు:

> **ఆ వాగ్దానమును యావత్సంతతికి, అనగా...అబ్రాహామునకున్నట్టి విశ్వాసముగలవారికి...దృఢము కావలెనని, కృపననుసరించినదై యుండునట్లు, అది విశ్వాసమూలమైనదాయెను (రోమా. 4:16).**

మరియు ఇశ్రాయేలు చరిత్ర అంతటిలో, దేవుడు వారితో కృపతో వ్యవహరించుటను కొనసాగించాడు. ఇశ్రాయేలు దేశము తరచుగా దేవునికి అపనమ్మకముగా ఉండెను అని పాత నిబంధనతో సుపరిచితులైన ప్రతి ఒక్కరికి తెలుసు. వారు దేవుని మీద సణిగారు. ఆయన వారి కొరకు కలిగియున్న ప్రణాళికలను బట్టి కోపపుచ్చుకున్నారు. వారు ఇతర దేవతలను ఆరాధించారు. వారు తమ పొరుగువారితో దుర్వ్యవహారం చేశారు. వాస్తవానికి, దేవుడు వారిని ఐగుప్తు బానిసత్వములో నుండి విడిపించుచున్న సమయములో కూడా వారు ఇవన్నీ చేశారు! యెషయా 63:11-14లో యెషయా దేవుని నిబంధన కృపను గూర్చి ఆలోచన చేసిన విధానమును వినండి:

> **పూర్వదినములను మోషేను తన జనులను సముద్రములో నుండి [ఆయన] తోడుకొనివ[చ్చెను]. [ఆయన] తమలో తన పరిశుద్ధాత్మను [ఉంచెను] ... మోషే కుడిచేతి వైపున మహిమగల తన బాహువును పోని[చెను] ... వారిముందర నీళ్లను విభజిం[చెను] ... [మరియు వారిని] అగాధజలములలో నడిపిం[చెను] ... యెహోవా ఆత్మ వారికి విశ్రాంతి కలుగజేసెను (యెషయా 63:11-14).**

దేవుడు ఇశ్రాయేలును ఐగుప్తు నుండి విమోచించినప్పుడు ఆయన వారికి నిబంధన కృపను చూపాడు. వారి కొరకు ఆయన యెర్ర సముద్రమును పాయలు చేశాడు, ఫరో సైన్యమును నాశనము చేశాడు, మరియు ఇశ్రాయేలుకు వాగ్దాన దేశములో విశ్రాంతినిచ్చాడు. ఇన్ని ఆశీర్వాదములు పొందిన తరువాత కూడా ఇశ్రాయేలు ఆయనకు విరోధముగా పాపము చేసింది. అయితే వారు పాపము చేయుటను కొనసాగించినప్పుడు కూడా, దేవుని ఆత్మ వారికి నిబంధన కనికరమును మరియు కృపను ఇచ్చుట కొనసాగించాడు.

> పాత నిబంధనలో, దేవుడు ప్రతి ఒక్కరి పట్ల కనికరమును మరియు ఓరిమిని చూపాడు ... అయితే ఆయన ఇశ్రాయేలుతో నిబంధన కలిగియున్నాడు కాబట్టి వారి పట్ల విశేషమైన సహనమును చూపాడు. “ఇశ్రాయేలూ, మీరెంతో నీతిమంతులుగనుక, లేక మీరు ప్రజలందరిలో శ్రేష్ఠులు కనుక నేను మీ కొరకు ఇలా చేయలేదు, ఎందుకంటే మీరు ప్రజలందరిలో అల్పులైయున్నారు” అని ఆయన వారితో చెప్పాడు. “నేను మిమ్మును ప్రేమించాను కాబట్టి, నేను మీ పితరులతో వాగ్దానము చేశాను కాబట్టి నేను దీనిని చేశాను” అని ఆయన సెలవిచ్చాడు. అంతేగాక, ఇశ్రాయేలు ద్వారా దేవుడు తనను తాను దేశములకు బయలుపరచుకొనవలసియుండెను. అబ్రాహాము వారసులు దేవుని నిబంధనను అనుసరించునట్లు వారిని సరియైన మార్గములో పెంచుటకు ఆయన అబ్రాహామును ఎన్నుకొంటిని అని దేవుడు అబ్రాహాముకు తెలిపాడు. కాబట్టి, దేవుడు క్రమముగా సహనమును చూపాడు, కాని ఆయన వారితో చేసిన నిబంధన వలన మరియు అబ్రాహాము సంతతి ద్వారా దేశములన్నిటిని ఆశీర్వదించుటకు దేవుడు కలిగియుండిన ఉద్దేశ్యము వలన ఆయన విశేషముగా ఇశ్రాయేలు పట్ల సహనమును చూపాడు.
>
> — డా. క్రెగ్ ఎస్. కీనర్

అబ్రాహాము మొదలుకొని క్రీ.పూ. ఐదవ శతాబ్దములో రాజ్యమును పునరుద్ధరించుటకు జరిగిన ప్రయత్నముల వరకు ఇశ్రాయేలు యొక్కజాతీయ చరిత్రను నెహెమ్యా 9వ అధ్యాయము క్రోడీకరిస్తుంది. మరియు ఈ సారాంశమంతటిలో, వారు విచ్చలవిడిగా తిరుగుబాటు చేసిన తరువాత కూడా దేవుడు ఇశ్రాయేలుతో ప్రేమ మరియు కనికరముతో వ్యవహరించాడు అని మనము చూస్తాము. ఈ అధ్యాయములో ఆత్మ యొక్క నిబంధన కృపకు కొన్ని ఉదాహరణలను వినండి. నెహెమ్యా 9:17-20లో, మనము ఇలా చదువుతాము:

> నీవు క్షమించుటకు సిద్ధమైన దేవుడవును, దయావాత్సల్యతలు గలవాడవును, దీర్ఘశాంతమును బహు కృపయు గలవాడవునైయుండి వారిని విసర్జింపలేదు. వారు ఒక పోతదూడను చేసికొని–ఐగుప్తులోనుండి మమ్మును రప్పించిన దేవుడు ఇదే అని చెప్పి, నీకు బహు విసుకు పుట్టించినను వారు ఎడారిలో ఉండగా నీవు బహువిస్తారమైన కృప కలిగినవాడవై వారిని విసర్జింపలేదు; ... వారికి బోధించుటకు నీ యుపకారాత్మను దయ చేసితివి (నెహెమ్యా 9:17-20).

ఇక్కడ నెహెమ్యా మోషే దినములలో ఇశ్రాయేలు చేసిన పాపమును సూచించుచున్నాడు. ఇశ్రాయేలువారు ఈ విగ్రహారాధనలను మరియు దైవదూషణలను చేశారు అను వాస్తవము ఇశ్రాయేలీయులలో అనేకమంది నిజమైన విశ్వాసులు కారు అను విషయమును రుజువు చేస్తుంది. అయినప్పటికీ, వారు దేవునితో నిబంధనలో ఉండిరి, మరియు ఆయన వారితో అప్పటికీ నిబంధన కృపతో వ్యవహరించాడు. నెహెమ్యా ఉద్ఘాటించినట్లు, దేవుడు తన ఆత్మను ఇశ్రాయేలును శిక్షించుటకు పంపలేదుగాని, వారికి బోధించుటకు పంపాడు.

దావీదు దినములలో, దేవుడు కృపతో ఇశ్రాయేలులో ఒక శాశ్వత రాజవంశమును స్థిరపరచాడు. అయితే ప్రజలు ఎంత అపనమ్మకస్తులుగా ఉండిరి అంటే, క్రీ.పూ. 930లో, దేవుడు రాజ్యమును ఇశ్రాయేలు అను ఉత్తర రాజ్యముగా మరియు యూదా అను దక్షిణ రాజ్యముగా విభాగించాడు. తరువాత కొన్ని వందల సంవత్సరముల పాటు, ప్రజలను పశ్చాత్తాపపడునట్లు ప్రోత్సహించుటకు దేవుడు ప్రవక్తలను పంపుట ద్వారా నిబంధన కృపను వ్యకపరచుటను కొనసాగించాడు. కాని వారు పశ్చాత్తాపపడలేదు. కాబట్టి, ఆయన క్రీ.పూ. 722లో ఇశ్రాయేలును, మరియు క్రీ.పూ. 586లో యూదాను చెరలోనికి పంపాడు. అయితే అప్పటికి కూడా, ఆయన తన నిబంధన కృపను కొనసాగించాడు. నెహెమ్యా 9:30-31లో మనము ఇలా చదువుతాము:

> నీవు అనేక సంవత్సరములు వారిని ఓర్చి, నీ ప్రవక్తలద్వారా నీ ఆత్మచేత వారిమీద సాక్ష్యము పలికితివిగాని వారు వినక పోయిరి; కాగా నీవు ఆయా దేశములలోనున్న జనులచేతికి వారిని అప్పగించితివి. అయితే నీవు మహోప కారివై యుండి, వారిని బొత్తిగా నాశనముచేయకయు విడిచిపెట్టకయు ఉంటివి. నిజముగా నీవు కృపాకనికరములుగల దేవుడవైయున్నావు (నెహెమ్యా 9:30-31).

నెహెమ్యా కాలములో రాజ్యమును పునరుద్ధరించుటకు చేయబడిన ప్రయత్నములు దేవుని నిబంధన కృపకు మరొక ఉదాహరణ అయ్యున్నవి. ప్రజలు అపనమ్మకత్వములో కొనసాగారు కాబట్టి ఈ ప్రయత్నములు విఫలమయ్యాయి. కాని దేవుని కృప స్థిరముగా నిలిచియుండినది, తద్వారా ఆయన దేశమును తరువాత ఐదు శతాబ్దముల పాటు భద్రపరచాడు మరియు కొనసాగించాడు, మరియు ఆయన మెస్సీయ లేక క్రీస్తునందు విశ్వాసము ద్వారా పునరుద్ధరిస్తాను అని వాగ్దానము చేశాడు. జెకర్యా 12:10 ఈ రానున్న రక్షణను వర్ణించు విధానమును వినండి:

> దావీదు సంతతివారిమీదను యెరూషలేము నివాసులమీదను కరుణ నొందించు ఆత్మను విజ్ఞాపనచేయు ఆత్మను నేను కుమ్మరిం[చెదను] (జెకర్యా 12:10).

కొన్ని అనువాదములు ఇక్కడ "ఆత్మ" అను మాటకు బదులుగా "ఒక ఆత్మ" అను పదమును ఉపయోగిస్తాయి. అయితే "కుమ్మరించెదను," లేక హెబ్రీ భాషలో *శఫాఖ్* (שָׁפַךְ) అను క్రియా పదము, "ఆత్మ"

అను మాటతో కలిపి ఉపయోగించబడినది, మరియు ఇది సాధారణముగా *దేవుని ఆత్మను* సూచిస్తుంది. ఇవే ఆలోచనలను మనము యెషయా 32:15, మరియు 44:3; యెహెజ్కేలు 39:29; మరియు యోవేలు 2:28, 29లో చూస్తాము.

ప్రాచీన ఇశ్రాయేలు యొక్క చరిత్ర వైఫల్యము మరియు నిరీక్షణతో నిండియున్నది. దేవుని నిబంధన వాగ్దానములు ఇశ్రాయేలు యొక్క అంతిమ విజయమును నిశ్చయపరచాయి. అయితే ఇశ్రాయేలు తరచుగా తరము వెంబడి తరము దేవుని మీద తిరుగుబాటు చేయుట, వారు అవిధేయతకు కలుగు పరిణామాలను ఎదుర్కొనుటకు దారితీసింది. ఇశ్రాయేలు రాజ్యము రెండుగా విభాగించబడింది, మరియు రెండు భాగములు తాము చేసిన పాపమును బట్టి చెరలోనికి ఈడ్వబడినవి. వారి చెర ముగిసిన తరువాత, వారి పునరుద్ధరణ ప్రయత్నములు విఫలమైయ్యాయి, ఎందుకంటే వారిని విమోచించిన వానికి వారు నమ్మకముగా ఉండలేకపోయారు. అయినను, దేవుని నిబంధన కృప బలముగా నిలిచియుండినది. మరియు ఆ కృపలో, తన నిబంధన దేశమును విమోచించుటకు ఆయన తుదకు యేసును పంపాడు. ఆ దేశములో కొందరు ఆయనను మెస్సీయగా స్వీకరించి ఆదిమ సంఘములోని సభ్యులైయ్యారు.

పాత నిబంధనలో ఆత్మ సంఘముతో దైవకృతముతో వ్యవహరించిన విధానమును మనస్సులో ఉంచుకొని, ఇప్పుడు క్రొత్త నిబంధనలోని నిబంధన కృప వైపుకు మన దృష్టిని త్రిప్పుదాము.

## క్రొత్త నిబంధన

పాత నిబంధనలోని సంఘము వలెనే, క్రొత్త నిబంధన సంఘములో విశ్వాసులు మరియు అవిశ్వాసులు ఉన్నారు. మరియు, పాత నిబంధనలో వలెనే, సంఘ సమాజము *అంతా* దేవునితో నిబంధనలో ఉన్నది. ఇందుమూలముగానే క్రొత్త నిబంధన సంఘములో ఉన్న అవిశ్వాసులను గూర్చి తరచుగా ప్రస్తావిస్తూ ఉంటుంది. ఉదాహరణకు, మత్తయి 13:24-30లో గురుగులు మరియు గోధుమలను గూర్చి యేసు చెప్పిన ఉపమానము, సంఘములో అవిశ్వాసులు ఉంటారని ఊహిస్తుంది, మరియు విశ్వాసులమని చెప్పుకొనువారు కూడా రక్షింపబడని అవకాశము ఉంటుంది అని అది హెచ్చరిస్తుంది. గలతీ. 5:4లో, ధర్మశాస్త్రము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటకు ప్రయత్నించువారు కృపకు దూరము చేయబడతారు అని పౌలు చెబుతున్నాడు. మొదటి తిమోతి 1:19, 20 “విశ్వాసమును ఓడ బద్ధలై” “సాతాను చేతికి అప్పగించబడిన” కొందరిని గూర్చి మాట్లాడుతుంది. పరిశుద్ధాత్మలో పాలివారైనవారు కూడా దారితప్పి నశించిపోయే ప్రమాదము ఉన్నదని హెబ్రీ. 6:4-6 హెచ్చరిస్తుంది. ఈ ఆలోచనలు అన్ని పాత మరియు క్రొత్త నిబంధనలలోని సంఘము మధ్య కొనసాగింపుగా ఉన్నాయి. హెబ్రీ. 10:26-29 సంఘములో ఉన్న అవిశ్వాసులను గూర్చి మాట్లాడు విధానమును వినండి:

> మనము సత్యమునుగూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలి యికను ఉండదు ... ఎవడైనను మోషే ధర్మశాస్త్రమును నిరాకరించినయెడల ... కనికరింపకుండ వాని చంపించుదురు ... ఇట్లుండగా దేవుని కుమారుని, పాదములతో త్రొక్కి, తాను పరిశుద్ధపరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి, కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించినవాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును? (హెబ్రీ. 10:26-29).

సంఘములో నిశ్చయముగా అవిశ్వాసులు ఉంటారు, మరియు వారు తుదకు దేవుని తీర్పును ఎదుర్కొంటారు. అయితే దీనికి ముందు, వారు నిబంధన కృపను పొందుకుంటారు. వారికి "సత్యమును గూర్చి అనుభవజ్ఞానము" ఉన్నది. వారు "నిబంధన రక్తము" ద్వారా శుద్ధిచేయబడ్డారు. మరియు "కృపకు మూలమగు ఆత్మ" వారికి పరిచర్య చేస్తుంది.

మన సంఘములలోని ప్రజలందరు విశ్వాసులైయున్నారు అని నేను ఆశించుచున్నాను. అయితే మన విశ్వాసము ఎలా ఉన్నను, మనము దేవునితో నిబంధనలో ఉన్నాము అను వాస్తవము పరిశుద్ధాత్మ మనకు కొంత పరిమాణములో నిబంధన కృపను అనుగ్రహిస్తాడు అను అర్థమునిస్తుంది. ఇది రక్షించు కృప కాదు — ఆ కృప విశ్వాసుల కొరకు ఏర్పాటుచేయబడియున్నది. అయినను ఇది కూడా కృప అయ్యున్నది. అయినప్పటికీ, మనము అయోగ్యులమైయున్నప్పుడు కూడా దేవుడు చూపు అనుగ్రహము మన జీవితములను అభివృద్ధి చేసి మనము రక్షింపబడు అవకాశమును ఇస్తుంది.

> రక్షింపబడనివారు దేవునితో నిబంధనలో ఉండుట నుండి ప్రయోజనమును పొందుతారు... అనగా వారు దృశ్యమైన సంఘములో పేరు కొరకు సభ్యులైయున్నారు అని అర్థము. మరియు దృశ్యమైన సంఘములో దేవుడు వాక్య బోధన ద్వారా, బాప్తిస్మము మరియు ప్రభువు బల్ల అను సంస్కారములను ఆచరించుట ద్వారా తన స్వభావమును కనుపరుస్తాడు. ఈ ఆచారములను పాటించుట ద్వారా, వారికి బోధింపబడిన వాక్యమును వినుట ద్వారా ఈ ప్రజలు ప్రయోజనమును పొందుతారు. సంఘ నాయకులు వారికి ఇచ్చు సేవలను వారు పొందుకుంటారు... అంతేకాదుగాని, దృశ్యమైన సంఘములో — కొన్ని నిగూఢమైన రీతులలో — దేవుడు తన ప్రజలను సంరక్షిస్తాడు అని కూడా నేను చెబుతాను. వారు అపాయమును ఎదుర్కొను విషయముల నుండి ఆయన వారిని కాపాడతాడు... కాబట్టి, వారు ఆయనకు జవాబుదారులైయుంటారు. ఒకదినమున వారు అనేక విషయములకు జవాబు ఇవ్వవాలసియుంటుంది, అయితే అప్పటి వరకు వారు ఈ అద్భుతమైన ధన్యతలను

ఆస్వాదిస్తారు, మరియు నా ఆలోచన ప్రకారం దేవుడు అన్ని విధములుగా వారిని చేరుటకు ప్రయత్నించుచున్నాడు, వారికి బోధించుచున్నాడు, వారికి సువార్తను అందించుచున్నాడు, ఆయనను నమ్ముటకు మరియు ఆయనను అనుసరించుటకు అవకాశములను ఇచ్చుచున్నాడు, మరియు వారు రక్షింపబడనివారిగా ఉన్నప్పటికీ, దేవునితో నిబంధనలో ఉండుట అద్భుతమైన ఆశీర్వాదమైయున్నది అని కూడా నేను ఖచ్చితముగా చెబుతాను.

—రెవ. మైక్ ఒస్బోర్న్

ఉదాహరణకు, సంఘములో భాగమైయున్న ప్రతి ఒక్కరికి క్రమము తప్పక సువార్త అందజేయబడుతుంది, వారు మారుమనస్సు పొంది రక్షింపబడుటకు తరుణము కూడా ఇవ్వబడుతుంది. మరియు దేవుడు సంఘము కొరకు సమూహికముగా ఇచ్చు కృపను, అనగా మన విరోధుల నుండి కాపుదలను, మన భూలోక అవసరతలను తీర్చుటను, మన పాపములకు భూలోక శిక్ష విషయమునకు వచ్చినప్పుడు దీర్ఘశాంతమును కనుపరచు వంటివాటిని మనమంతా పంచుకొనుచున్నాను. అపొ. 9:31లో ఆదిమ సంఘము యొక్క ఒక ఉదాహరణను పరిగణించండి, అక్కడ ఇలా వ్రాయబడియున్నది:

> కావున యూదయ గలిలయ సమరయ దేశములందంతట సంఘము క్షేమాభివృద్ధినొందుచు సమాధానము కలిగియుండెను; మరియు ప్రభువునందు భయమును పరిశు ద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను (అపొ. 9:31).

ఆత్మ కృపతో మన పాపములను కట్టడిచేసి, మనందరికీ కొంత వరకు సమాధానమును, బలమును మరియు ప్రోత్సాహమును అనుగ్రహిస్తాడు.

అంతేగాక, సంఘము యొక్క సహవాసము ద్వారా పరిశుద్ధాత్మ సంఘములో ఉన్న ప్రతి ఒక్కరికి పరిచర్య చేస్తాడు. దానిలో సభ్యులంతా ప్రేమించుటకు, ఒకరికొకరు మద్దతునిచ్చి సహాయము చేసుకొనుటకు బలపరుస్తాడు మరియు పురికొల్పుతాడు. ఉదాహరణకు, నిబంధన కృపలో అపొ. 2:44 మరియు 2 కొరింథీ. 9:13, 14లో మనము చూచునట్లు సంఘము వస్తువులను మరియు ధనమును పంచిపెట్టుకొనుట కూడా భాగమైయున్నది. మరియు ఎఫెసీ. 4:3లో పౌలు వ్రాసినట్లు మనము ఒకరితో ఒకరము పంచుకొను ఐక్యత మరియు సమాధానము కూడా దీనిలో భాగమైయున్నది. మరియు ఈ పాఠములోని తరువాత భాగములలో మనము చూడబోవుచున్నట్లు, దీనిలో ఆత్మ యొక్క ఇతర కృపగల పరిచర్యలు కూడా భాగమైయున్నవి.

సంఘములో పరిశుద్ధాత్మ నిబంధన కృప ద్వారా చేయు దైవకృత కార్యములను మనము పరిగణించాము కాబట్టి, ఆయన ఇచ్చిన లేఖనము అను దైవకృతమును ఇప్పుడు మనము చూద్దాము.

# లేఖనము

లేఖనము అనేకమంది మానవులకు అందుబాటులో ఉన్నది. అయితే లేఖనము మానవాళి అంతటికీ బయలుపరచబడలేదు అని గుర్తించుట ప్రాముఖ్యమైయున్నది. అది విశేషముగా దేవుని నిబంధనా సమాజమునకు — అనగా క్రీస్తు సంఘమునకు — విశేషముగా ఇవ్వబడింది. లేఖనము యొక్క దైవ ప్రేరేపిత మానవ రచయితలుగా పరిశుద్ధాత్మ తన నిబంధన సమాజములోని ప్రజలను ఎన్నుకున్నాడు. పాత మరియు క్రొత్త నిబంధనలలో, వారు తమ రచనలను సంఘమునకు అందించారు.

ఈ పాఠములో, సంఘములో పరిశుద్ధాత్మ కార్యమును చూచుటలో మనకు సహాయము చేయు లేఖనములోని మూడు విషయముల మీద మాత్రమే మనము దృష్టిపెడదాము. మొదటిగా, ఆత్మ లేఖనమును ప్రేరేపించుటను గూర్చి మనము మాట్లాడదాము. రెండవదిగా, లేఖనములో ఆత్మ యొక్క ఐక్య సందేశమును మనము చూద్దాము. మరియు మూడవదిగా, లేఖనములో సంఘము కొరకు ఆయన యొక్క నిబంధన ఉద్దేశ్యమును మనము పరిశీలిద్దాము. ఆత్మ ప్రేరణతో మనము ఆరంభిద్దాము.

## ప్రేరణ

"ప్రేరణ" అను పదమునకు "ఊదుట" అని అర్థము. కాబట్టి, పరిశుద్ధాత్మ మానవ రచయితలను ప్రేరేపించాడు అని మనము చెప్పినప్పుడు, ఆయన తన మాటలను వారిలోనికి ఊదాడు అను అర్థమునిచ్చుచున్నాము. ఇందుమూలముగానే 2 తిమోతి 3:16లో ఇలా వ్రాయబడియున్నది:

> దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము

పరిశుద్ధాత్మ లేఖన రచనలను ప్రేరేపించిన విధానమును గూర్చి, పరిశుద్ధాత్మ మరియు మానవ రచయితలు పోషించిన పాత్రలను గూర్చి పండితులు విభిన్నమైన అభిప్రాయములను కలిగియున్నారు. అయితే సాధారణంగా, ఈ అభిప్రాయములను మూడు విభాగములలో మనము చూడవచ్చు.

అనేక విమర్శనాత్మక వ్యాఖ్యాతలు మనము "కాల్పనిక ప్రేరణ" అని పిలచుదానిని హత్తుకుంటారు. ఒక గొప్ప ఆలోచన లేక అద్భుతమైన దృశ్యమును చూచుట ద్వారా ఒక కళాకారుడు "ప్రేరేపించబడు" విధముగానే పరిశుద్ధాత్మ మానవ రచయితలను వ్రాయుటకు ప్రేరేపించాడు అని వారు నమ్ముతారు. ఈ భావనలో, వాస్తవానికి పరిశుద్ధాత్మ లేఖనములోని మాటలను నియంత్రించలేదు లేక పర్యవేక్షించలేదు. కాబట్టి, లేఖనమును వాస్తవానికి దాని యొక్క మానవ రచయితలే వ్రాశారు.

అనేకమంది సాంప్రదాయిక క్రైస్తవులు మనము "అనాలోచిత ప్రేరణ" అని పిలచు అభిప్రాయమును హత్తుకుంటారు. ఈ దృష్టికోణములో, పరిశుద్ధాత్మ మానవ రచయితలను ఎంతగా నియంత్రించాడు అంటే,



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

వీరికి లేఖనములో ఎలాంటి సృజనాత్మక పాలుపంపులు లేవు. ఈ అభిప్రాయమును కొన్నిసార్లు "చెప్పివ్రాయించడము" అని కూడా అంటారు, ఎందుకంటే ఇది మానవ రచయితలను ఆత్మ వారికి చెప్పిన ఖచ్చితమైన మాటలను వ్రాసిన సహాయకులుగా మాత్రమే చూస్తుంది.

కాల్పనిక మరియు అనాలోచిత ప్రేరణకు భిన్నముగా, బైబిలు మనము "కర్బన సంబంధమైన ప్రేరణ" అని పిలచుదానిని ప్రతిపాదిస్తుంది. దీనిని "కర్బన సంబంధమైన" అని ఎందుకు పిలుస్తారు అంటే, ఇది లేఖనము యొక్క మానవ రచయితల యొక్క స్వాభావిక రచనా ప్రక్రియలను, వారి సొంత ఆలోచనలు, పదములు మరియు వ్యక్తిత్వములను ఉపయోగిస్తుంది. కాబట్టి, ఇది అనాలోచితమైనది కాదు. అయితే ఇది కాల్పనిక ప్రేరణ కూడా కాదు, ఎందుకంటే పరిశుద్ధాత్మ తనకు నచ్చిన విషయములు వ్రాయునట్లు వారి రచనలను నడిపించాడు అని, మరియు అది వారు తప్పిదములు చేయకుండా నివారించింది అని ఇది తెలియజేస్తుంది. 2 పేతురు 1:20-21లో పేతురు ప్రేరణను వివరించిన విధానమును వినండి. ఏమనగా,

> ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి (2 పేతురు 1:20-21).

లేఖనము యొక్క మానవ రచయితల యొక్క పాత్రను లేక చిత్తమును కూడా పేతురు తిరస్కరించలేదు. లేఖనము పరిశుద్ధాత్మ ద్వారా కలిగినది అని, మరియు పరిశుద్ధాత్మ వారి రచనలను నడిపించాడు అని మాత్రమే అతడు చెబుతున్నాడు.

ఈ భావనలో, పరిశుద్ధాత్మ నిజముగా లేఖనము యొక్క రచయిత అయ్యున్నాడుగాని, కేవలం పురికొల్పువాడు మాత్రమే కాదు. మనము ఇవే అభిప్రాయములను 2 సమూయేలు 23:2; అపొ. 1:16, మరియు 4:25; మరియు హెబ్రీ. 3:7 వంటి వాక్యభాగములలో కూడా చూస్తాము. మరొక వైపున, ఇతర బైబిలు రచయితలు కూడా వారి రచనలలో తమ సొంత వ్యక్తిగత పాలుపంపులను, మరియు తోడ్పాటులను సూచిస్తారు. లూకా 1:3లో లూకా తన పనిని వర్ణించిన విధానమును వినండి:

> గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటిని గూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని (లూకా 1:3).

తన రచనలో పరిశుద్ధాత్మ యొక్క పాలుపంపులను లూకా తిరస్కరించలేదు. అతడు తన సొంత అవగాహనతో వ్రాశాడు అని, తాను చేసిన పరిశోధన ఆధారముగా విషయములను నమోదు చేశాడు అని

మాత్రం అతడు స్పష్టము చేస్తున్నాడు అంతే. ఈ భావనలో, లూకా మరియు లేఖనము యొక్క ఇతర మానవ రచయితలు *గ్రంథకర్తలైయున్నారు*గాని, కేవలం చెప్పివ్రాయించడములో *సహాయకులుగా* మాత్రమే లేరు.

> పరిశుద్ధాత్మ మరియు మానవ రచయితలు, అనగా లేఖనము యొక్క రచయితలు, కర్బన సంబంధమైన ప్రేరణలో కలిసి పని చేస్తారు. బైబిలు రచయిత వ్రాయుచుండగా, పరిశుద్ధాత్మ వారితో కలసి ముందుకు నడిపించుచున్నాడు, మరియు ఇప్పుడు మనము దేవుని వాక్యము అని పిలచుదానిని వ్రాయుటకు బైబిలు రచయితను పురికొల్పుచున్నాడు. కాబట్టి, దీనిలో ఒక కలయిక ఉన్నది, ఒక ఐక్యత ఉన్నది, రచనా ప్రక్రియను నడిపించు పరిశుద్ధాత్మ మరియు మోషే లేక యెషయా లేక పౌలు వంటి లేఖన వాస్తవిక రచయితలు అయిన బైబిలు గ్రంథకర్తల యొక్క కలయిక ఉన్నది, ఒక సహకార కృషి జరుగుతుంది, తద్వారా ఆత్మ మరియు బైబిలు రచయితలు కలిసి లేఖనమును వ్రాశారు.
>
> — డా. గ్రెగ్ ఆర్. ఎల్లిసన్

ఇప్పుడు, లేఖనమంతా కర్బన సంబంధమైన ప్రేరణ కలిగియున్నప్పటికీ, ఆత్మ మానవ రచయితలతో అనేక విధములుగా కార్యము చేశాడు అని మనము ఒప్పుకోవాలి. బైబిలులోని కొన్ని భాగములు చెప్పి వ్రాయించబడినవిగా ఉన్నట్లు అనిపిస్తాయి, ఉదాహరణకు యెషయా 6:9, 10లో ఏమి చెప్పాలో దేవుడు యెషయాకు తెలియపరచాడు. మరియు నిర్గమ. 31:18లో మనము చదువునట్లు దేవుడు స్వయంగా తన హస్తములతో పది ఆజ్ఞలను వ్రాశాడు అని మోషే చెబుతున్నాడు. అయినను, లేఖన గ్రంథములు దేవుడు చేసిన మరియు చెప్పిన విషయములను గూర్చిన నివేదికలైయున్నాయని మనము గుర్తుంచుకోవాలి. అవి ఈ సన్నివేశములను నమోదు చేయుటకు మానవ రచయితలు వ్రాసిన గ్రంథములైయున్నవి. కేవలం దేవుని నుండి వచ్చిన పలుకులు మాత్రమే కలిగియున్న గ్రంథము లేఖనములో ఒకటి కూడా లేదు.

లేఖనములోని మరికొన్ని భాగములు కాల్పనిక ప్రేరణకు దగ్గరగా ఉన్నట్లు అనిపిస్తాయి, ఇవి రచయితలు భూలోక విషయములను పరిగణించిన జ్ఞాన సాహిత్య గ్రంథములు. ఉదాహరణకు, సామెతలు 30:25-28 చీమలు, చిన్న కుందేళ్లు, మిడతలు మరియు బల్లి యొక్క అనుదిన జీవితములను గూర్చి మాట్లాడుతుంది. వేసవిలో చీమలు ఆహారమును సమకూర్చుకుంటాయి అను జ్ఞానము పరిశుద్ధాత్మ అనుగ్రహిస్తే మాత్రమే లభిస్తుంది అని ఎవరూ వాదించరు!

అయినను, లేఖనము రెండు విషయములను కనుపరుస్తుంది: ఒకటి, లేఖనము యొక్క మానవ రచయితలు ఆత్మ చెప్పిన మాటలను వ్రాయు సహాయకులు మాత్రమే కాదు. మరియు రెండు, అప్పుడప్పుడు కాల్పనిక ప్రేరణ వలె అనిపించినప్పటికి కూడా, సంఘమునకు దేవుని వాక్యమును

బయలుపరచుటలో, మరియు ఆయన యొక్క ప్రేరేపిత మానవ రచయితల ద్వారా సంఘము కొరకు దానిని నమోదు చేయుటలో పరిశుద్ధాత్మ ఎల్లప్పుడూ అన్యోన్యముగా పాలుపంచుకుంటాడు.

పరిశుద్ధాత్మ లేఖనమును ప్రేరేపించిన విధానమును చూశాము కాబట్టి, బైబిలులో ఆయన యొక్క ప్రాధమిక సందేశమును గూర్చి ఇప్పుడు మనము మాట్లాడదాము.

## సందేశము

లేఖనము యొక్క కేంద్ర సందేశమును మనము అనేక విధములుగా వర్ణించవచ్చు. ఒక విధముగా, దానిని మనము మానవ సృష్టి, పాపములోనికి పతనము, విమోచన, మరియు అంతిమ మహిమపరచబడు చరిత్రగా చూడవచ్చు. లేక దేవుని పట్ల మానవ నమ్మకము మరియు బాధ్యతను గూర్చి మాట్లాడుతూ మరింత క్రమబద్ధమైన పద్ధతిని మనము అనుసరించవచ్చు. వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజంలోని మూడవ జవాబు చెబుతున్నట్లు:

> దేవుని గూర్చి, మరియు మానవుని నుండి దేవుడు ఆశించు బాధ్యతను గూర్చి మానవుడు ఏమి నమ్మాలో లేఖనములు ప్రధానముగా బోధించుచున్నాయి.

లేక బైబిలు యొక్క కేంద్ర సందేశమును మనము దేవుని కొరకు ప్రేమ మరియు పొరుగువాని కొరకు ప్రేమను గూర్చి యేసు చెప్పిన మాటల దృష్ట్యా క్రోడీకరించవచ్చు. మత్తయి 22:37-40లో, యేసు ఇలా బోధించాడు:

> అందుకాయన “నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింప వలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నవని అతనితో చెప్పెను (మత్తయి 22:37-40).

యేసు “ధర్మశాస్త్రము మరియు ప్రవక్తలు” అని చెప్పినప్పుడు, ఆయన పాత నిబంధన లేఖనములన్నిటిని సూచించాడు. కాబట్టి మనము పాత నిబంధనను — పరిణామముగా క్రొత్త నిబంధనను కూడా — రెండు గొప్ప ఆజ్ఞలను ఉపయోగించి క్రోడీకరించవచ్చు.

అయితే లేఖనములో పరిశుద్ధాత్మ యొక్క ప్రధానమైన సందేశమును గూర్చి మనము మాట్లాడునప్పుడు, మన మనస్సులో మరొక విషయము ఉంటుంది — అది ఈ సారాంశములన్నిటిని కలిగియున్నదైయుంటుంది. ఈ సారాంశములన్నీ పూర్తిగా నిబంధన ఆధారితమైనవి అను విషయమును ఆధునిక పాఠకులు చూడలేకపోతారు. మరియు ఇది పరిశుద్ధాత్మ సంఘమునకు ఇచ్చు అత్యంత

ప్రాముఖ్యమైన సందేశమైయున్నది. లేఖనము ప్రధానముగా ఒక *నిబంధన పత్రమైయున్నది.* ఆయనతో మన అనుబంధమును నిర్వచించు మరియు వర్ణించు విధానములలో అది దేవుని ఆయన నిబంధన ప్రజలకు బయలుపరుస్తుంది. అది మన పట్ల ఆయన కలిగియున్న నిబంధనా దయను నమోదు చేస్తుంది. అది ఆయన మన యొద్ద నుండి ఆశించు మానవ స్వామిభక్తిని వివరిస్తుంది. మరియు అది మన అంతిమ రక్షణ లేక శిక్షతో సహా మన విధేయత లేక అవిధేయత యొక్క పరిణామాలను తెలియజేస్తుంది. ఏదో ఒక విధముగా, లేఖనములోని ప్రతి వాక్యభాగము మౌలిక నిబంధన బాధ్యతలను నెరవేర్చుతుంది.

ఉదాహరణకు, మానవాళి యొక్క సృష్టి, పతనము, విమోచన మరియు మహిమపరచబడుటను గూర్చిన వృత్తాంతమును వేదాంతవేత్తలు చెప్పునప్పుడు, వారు దానిని ప్రతి యుగముకు అనుసంధానముగా ఇవ్వబడిన పలు నిబంధన నిర్వహణలను ఉపయోగించి చెబుతారు. కాబట్టి, లేఖనము యొక్క సందేశమును మనము ఈ షరతులకు అనుగుణంగా వర్ణిస్తే, సాధారణముగా మనము ఆదాము, నోవహు, అబ్రాహాము, మోషే, దావీదు మరియు యేసు యొక్క నిబంధన నిర్వహణలను పరిగణలోనికి తీసుకుంటాము. మరియు ఈ నిర్వహణలలో ప్రతిది దేవునితో నిబంధనలో ఉండుట యొక్క అర్థమును మనకు బోధిస్తుంది.

వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం లేఖన సందేశమును క్రోడీకరించు విధానమును మనము పరిగణించినప్పుడు, అది స్వయంగా దేవునితో మరియు ఆయన దయమీద, మరియు ఆయన ఆశించు మానవ స్వామిభక్తి మీద — అనగా నిబంధన అనుబంధములోని రెండు లక్షణముల మీద — దృష్టిపెడుతుంది అని మనము చూస్తాము. మరియు మత్తయి 22లో యేసు చేసిన విధముగా బైబిలు సందేశమును మనము క్రోడీకరించుటకు ప్రయత్నించినప్పుడు, మనము నిశ్చయముగా దాని యొక్క నిబంధన స్వభావమును గుర్తించకుండా ఉండలేము.

దేవుని ప్రేమించమను ఆజ్ఞ ద్వితీ. 6:5లో ఉన్నది. ఆ అధ్యాయము తన ప్రజలతో దేవుని యొక్క నిబంధన అనుబంధమును గూర్చి ఒక అద్భుతమైన సారాంశమును అందిస్తుంది. మొదటిగా, దేవుడు వారితో చేసిన వాగ్దానముల ప్రకారం వారు దేవుని నిబంధన జనులైయున్నారని ఇది ఇశ్రాయేలుకు జ్ఞాపకము చేస్తుంది. రెండవదిగా, ఇశ్రాయేలును ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించుటలో దేవుడు చూపిన దైవిక దయను అది గుర్తుచేసుకుంటుంది. మూడవదిగా, దేవుని నియమములన్నిటిని నిజాయితీగల మరియు ప్రేమగల హృదయముతో పాటించవలసిన మానవ స్వామిభక్తి యొక్క అవసరతను అది ఉద్ఘాటిస్తుంది. మరియు నాల్గవదిగా, వారు ఆయన ధర్మశాస్త్రమును పాటించిన యెడల ఆయన ప్రజలు పొందుకొను గొప్ప ఆశీర్వాదములను, మరియు ఆయన మీద తిరుగుబాటు చేసిన యెడల వారు పొందుకొను ఘోరమైన శాపములను అది వివరిస్తుంది. కాబట్టి, మనము ద్వితీ. 6:5కు చేరుకొనినప్పుడు, దేవుని ప్రేమించుటను గూర్చి ఇవ్వబడిన ఆజ్ఞలో ఈ ఆలోచనలన్నీ భాగమైయున్నాయని మనము అర్థము చేసుకోవాలి.

> మన పూర్ణ మనస్సుతో, ఆత్మతో మరియు హృదయముతో దేవుని ప్రేమింపవలెనని మనకు ఆజ్ఞ ఇవ్వబడినప్పుడు, అది మన జీవితములలోని ప్రతి భాగమును



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

> ప్రభావితము చేస్తుంది. మరొక మాటలో, దీనిని “మీ సమస్తముతో దేవుని ప్రేమించుడి” అని కూడా అనువదించవచ్చు. మనతో నిబంధన చేసుకొనిన దేవుడు నమ్మకముగా ఉండవలసిన సమర్పణను మనకు ఇచ్చాడు, మరియు నిబంధనలో భాగముగా మనకు, మనతో నిబంధన చేసిన దేవునికి నమ్మకముగా ఉండు బాధ్యత ఇవ్వబడినది... మరొకమాటలో, మన మనస్సులతో, మన హృదయములతో మరియు మన ప్రాణములతో దేవుని ప్రేమించుట దేవుని పట్ల మనము చూపు నమ్మకత్వమునకు, మరియు దేవునికి మనము చూపు స్వామిభక్తికి ప్రతిస్పందనయైయున్నది. “ప్రభువా, మేము మా సమస్తమును నీ ముందుంచుచున్నాము” అని మనము దేవునికి చెబుతున్నాము.
>
> — పాస్టర్ ఒర్నాన్ క్రూజ్, అనువాదము

మన పొరుగువారిని ప్రేమించమని ఇవ్వబడిన ఆజ్ఞ కూడా ప్రధానముగా నిబంధన ఆధారమైయున్నది. యేసు విశేషముగా లేవీ. 19:18ని ఇక్కడ ఉపయోగించాడు. ద్వితీ. 6 వలె, లేవీ. 19 కూడా దేవుడు మరియు ఇశ్రాయేలు మధ్య నిబంధన అనుబంధమును ఉద్ఘాటిస్తుంది. “నేను మీ దేవుడనైన యెహోవాను” అను మాట పునరావృతమగుటలో మనము విశేషముగా దీనిని చూస్తాము. ఇశ్రాయేలునకు దేవునిగా, ఆయన నిబంధన సమాజమంతటికి వ్యాప్తి చెందినది. కాబట్టి, దేవుని రాజ్యములో మన పొరుగువారిని తోటి పౌరులుగా ప్రేమించుటను యేసు పునరుద్ఘాటించాడు. మనము ఒకరినొకరు దీవించుకొని, పగ మరియు ద్వేషము వంటి విషయములను విసర్జించాలి ఎందుకంటే, నిబంధన సమాజము యొక్క ఆధారముగా దేవుడు దీనినే స్థాపించాడు.

లేఖన సందేశము అంతా దేవుని నిబంధనతో అనుబంధము కలిగియున్నది. మరియు దానిని మనము చరిత్రగా చూసినా, లేక క్రమబద్ధ వేదాంతశాస్త్రముగా చూసినా, లేక దేవునితో మరియు మానవునితో సహవాసములో నివసించు ఒక ఆచరణాత్మక విషయముగా చూసినా ఇది వాస్తవమైయున్నది. లేఖనమంతా దేవునికి మానవునికి మధ్య ఉన్న నిబంధన అనుబంధము మీద ఆధారపడియున్నది. మరియు ప్రేరేపించబడిన లేఖనములో పరిశుద్ధాత్మ, వ్యక్తిగతముగాను మరియు సామూహికముగాను దేవుడు తన ప్రజలతో కలిగియున్న ఈ సమర్పణ సందేశమును మరలా మరలా ఉద్ఘాటించాడు.

పరిశుద్ధాత్మ దైవకృత కార్యమైన లేఖనమును ఇప్పటి వరకు ప్రేరణ మరియు నిబంధన సందేశము దృష్ట్యా పరిశీలించాము కాబట్టి, ఇప్పుడు ఉద్దేశ్యమును చూద్దాము.

# ఉద్దేశ్యము

లేఖనము నిబంధన సంబంధమైనది అనునది పరిశుద్ధాత్మ యొక్క కేంద్ర సందేశము అయ్యున్నది అని చూశాము కాబట్టి, ఇప్పుడు లేఖనము యొక్క ముఖ్య ఉద్దేశ్యము కూడా నిబంధన సంబంధమైనది అని గుర్తుంచుకోవాలి. లేఖనము పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపించబడినది కాబట్టి, మానవ రచయితల ఉద్దేశ్యములు కూడా ఎల్లప్పుడూ ఆత్మతో సమ్మతించినవి అని మనస్సులో ఉంచుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది. మరియు దీనిని గూర్చి సూటిగా ప్రస్తావించబడిన స్థలములను చూస్తూ ఈ ఐక్య ఉద్దేశ్యము నిబంధన అనుసారమైనది అని మనము నిర్ధారించవచ్చు.

ఆత్మ ఆయన నిబంధన ఉద్దేశ్యములను బయలుపరచిన నాలుగు విధానములను మనము చూద్దాము. మొదటిగా, దాని యొక్క రచయితలు మరియు వాస్తవిక శ్రోతలు దేవుని నిబంధన సమాజములో సభ్యులైయున్నారు అని లేఖనము గుర్తిస్తుంది.

## నిబంధన సమాజము

దేవుని నిబంధన రాయబారులుగా పనిచేసిన అపొస్తలులు మరియు ప్రవక్తలు క్రొత్త నిబంధనను వ్రాశారు. దేవుని ప్రజలను ఆయన నిబంధనకు బాధ్యులుగా చేయుట దాని పని అయ్యున్నది. అంతేగాక, అనేక క్రొత్త నిబంధన పత్రికలు, మరియు ప్రకటన గ్రంథము, కొన్ని ప్రాంతములలో ఉన్న వాటి యొక్క శ్రోతలను సంఘములు అని పిలుస్తాయి. హెబ్రీ పత్రిక దాని యొక్క శ్రోతలను గూర్చి తెలియపరచదు కాబట్టి అది ఒక మినహాయింపు అయ్యున్నది. అయితే అది కూడా సంఘమునకు వ్రాయబడినది అని సూచించుటకు దాని చివరి భాగములో కూడా అభివాదములు ఉన్నాయి. మొదటి యోహాను పత్రిక దాని యొక్క శ్రోతలను విశేషముగా గుర్తించదుగాని, శ్రోతలు క్రైస్తవులైయున్నారు అని మాత్రం చాలా స్పష్టముగా సూచిస్తుంది. మొదటి మరియు రెండవ తిమోతి, తీతు, 2 మరియు 3 యోహాను పత్రికలు విశేషముగా వ్యక్తుల కొరకు వ్రాయబడినవి. అయితే అవి కూడా విస్తృతమైన సంఘము కొరకు వ్రాయబడినట్లు వాటి రచయితలు ఉద్దేశించినట్లు వాటిలో ఆధారములు ఉన్నాయి, మరియు క్రొత్త నిబంధనలో వాటిని చేర్చుట ఈ విషయమును రుజువు చేస్తుంది. థియోఫిలాను వాటి యొక్క ప్రాథమిక గ్రహీతగా తెలుపు లూకా మరియు అపొస్తలుల కార్యములలో కూడా ఇలాంటిదే జరుగుతుంది. మరియు స్వయంగా సువార్త యొక్క సాహిత్యము, మరియు గ్రంథములన్నిటిలో ఇవ్వబడిన ఆజ్ఞలు, మత్తయి, మార్కు మరియు యోహాను యొక్క వాస్తవిక శ్రోతలు సంఘము అయ్యున్నది అని వాదిస్తాయి.

అవును, పాత నిబంధనలో కూడా దాని యొక్క నిబంధన శ్రోతలను గుర్తించు అనేక కథనములు ఉన్నాయి. అనేకమంది ప్రవక్తలు తమ శ్రోతలను విశేషముగా యూదా లేక ఇశ్రాయేలుగా గుర్తించారు. మరియు అన్య దేశములతో మాట్లాడిన ప్రవక్తలు కూడా — అనగా ఓబద్యా, యోనా మరియు నహూము వంటి వారు కూడా — తమ గ్రంథములను దేవుని నిబంధన జనులకు వ్రాశారు. పాత నిబంధన దేవుని ప్రజల



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

కొరకు వ్రాయబడినది అని రోమా. 9:4 మరియు అనేక ఇతర క్రొత్త నిబంధన వాక్యభాగములు వాదిస్తాయి. మరియు పాత నిబంధన శ్రోతలు దేవుని నిబంధన సమాజమైయున్నారు అనుటకు అనేక ఇతర సూచనలు కూడా ఉన్నాయి. ద్వితీ. 4:8లో మోషే పలికిన మాటలను పరిగణించండి:

> **మరియు నేడు నేను మీకు అప్పగించుచున్న యీ ధర్మశాస్త్ర మంతటిలో నున్న కట్టడలును నీతివిధులునుగల గొప్ప జనమేది? (ద్వితీ. 4:8).**

ధర్మశాస్త్రమును కలిగియుండుట ఇశ్రాయేలును ఇతర దేశముల నుండి వ్యత్యాసపరచింది అని మోషే సెలవిచ్చాడు. వారు మాత్రమే దేవుని నిబంధన ప్రజలు కాబట్టి వారు మాత్రమే దేవుని ధర్మశాస్త్రమును పొందుకున్నారు. నిర్గమ. 24:1-12లో మనము ఇదే ఆలోచనను కనుగొంటాము. అక్కడ, పది ఆజ్ఞలు మరియు నిబంధన గ్రంథము దేవునితో ఇశ్రాయేలు యొక్క నిబంధన అనుబంధమునకు ప్రత్యేకించబడినవిగా ఉన్నాయని మోషే చెప్పాడు.

నిబంధన శ్రోతలు 2 రాజులు 22, 23లో కూడా స్పష్టముగా కనిపిస్తారు, అక్కడ యూదా రాజైన యోషీయా దేవునితో ఇశ్రాయేలు యొక్క నిబంధనను నూతనపరచాడు. ఈ అధ్యాయములలో, హిల్కీయా ప్రవక్త దేవాలయములో "ధర్మశాస్త్రగ్రంథము"ను కనుగొన్నాడు. ఇది ద్వితీయోపదేశకాండము అయ్యున్నది అని అనేకమంది పండితులు నమ్ముతారు. స్పష్టముగా, అది అనేక సంవత్సరముల పాటు మరుగునపెట్టబడి నిర్లక్ష్యము చేయబడింది. అతడు ఆ గ్రంథమును చదివినప్పుడు, అతడు దానిలోని నిబంధన అంతర్భావములను గ్రహించి, దానిని యోషీయా రాజు యొద్దకు పంపాడు. మరియు యోషీయా ఆ గ్రంథమును చదివినప్పుడు, అతడు ఆ గ్రంథమును ఇశ్రాయేలు సమూహము మధ్య — అనగా పాత నిబంధన సంఘము మధ్య — చదువుతూ స్పందించాడు. దానిని "నిబంధన గ్రంథము" అని పిలచుట ద్వారా అతడు దాని యొక్క నిబంధన ఉద్దేశ్యమును ఉద్ఘాటించాడు. మరియు అతడు, అతని ప్రజలు దానిలోని నియమములను పాటించునట్లు అతడు పునః సమర్పణ చేసుకున్నాడు. 2 రాజులు 2:2-3లో ఈ కథనము వినండి.

> **[యోషీయా] వారు వినుచుండగా, యెహోవామందిరమందు దొరకిన నిబంధన గ్రంథములోని మాటలన్నిటిని చదివించెను. రాజు ... యెహోవా మార్గములయందు నడచి, ఆయన ఆజ్ఞలను కట్టడలను శాసనములను పూర్ణహృదయముతోను పూర్ణాత్మతోను గైకొని, యీ గ్రంథమందు వ్రాయబడియున్న నిబంధన సంబంధమైన మాటలన్నిటిని స్థిరపరచుదుమని యెహోవా సన్నిధిని నిబంధనచేయగా జనులందరు ఆ నిబంధనకు సమ్మతించిరి (2 రాజులు 23:2-3).**

లేఖనములో ఆత్మ యొక్క నిబంధన ఉద్దేశ్యమును కనుపరచు రెండవ రకమైన లేఖన భాగములు దేవుని దైవిక దయను చూపుటకు వ్రాయబడిన వాక్యభాగములైయున్నవి.

## దేవుని దయ

మనము ఇంతకు ముందు చెప్పినట్లు, దేవుని నిబంధనలో మూడు మౌలికమైన విషయములు ఉన్నాయి: దేవుని దైవికమైన దయ; ఆయన ఆశించు మానవ స్వామిభక్తి; విధేయత మరియు అవిధేయతకు కలుగు పరిణామాలు. వీటిలో ఒకదానిని బైబిలు రచయిత తన ఉద్దేశ్యముగా ప్రస్తావించినప్పుడు, అతడు ఆయన ప్రజలతో దేవుడు చేసిన నిబంధనను వివరించగోరాడు, నిర్ధారించగోరాడు, లేక ఉద్ఘాటించగోరాడు.

కీర్తనలు 102:17-18 దేవుని దైవికమైన దయను గూర్చి మాట్లాడు విధానమును వినండి:

> [యెహోవా] దిక్కులేని దరిద్రుల ప్రార్థన నిరాకరింపక వారి ప్రార్థనవైపు తిరిగియున్నాడు. యెహోవాను సేవించుటకై జనములును రాజ్యములును కూర్చబడునప్పుడు (కీర్తనలు 102:17-18).

ఇక్కడ మాట్లాడు వ్యక్తి సహాయము కొరకు వెదకుచున్నాడు అని, మరియు అతడు కనికరము, దయ మరియు విమోచన కొరకు దేవుని వైపు చూచాడు అని కీర్తనలు 102 యొక్క నేపథ్యము సూచిస్తుంది. అతడు లోకము మీద గొప్ప చక్రవర్తిగా దేవుని గుర్తించి, తన అవసరతలను తీర్చమని దేవుని అడిగాడు. భవిష్యత్ తరములు కూడా దేవుని దయను చూచి ఆయనను స్తుతించునట్లు దేవుడు తనను విమోచించిన విధానమును భవిష్యత్ తరముల వారికి చెప్పుట ఈ కీర్తన యొక్క ఉద్దేశ్యమైయున్నది. మరియు దేవుని దయను గుర్తించుట కొరకు ఇవ్వబడిన ఈ పిలుపు నిబంధనాత్మకమైనది. లూకా సువార్త యొక్క పరిచయ భాగమైన 1:3-4లో కూడా మనము దేవుని దయను చూస్తాము, అక్కడ లూకా ఇలా వ్రాశాడు:

> గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటి నన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని (లూకా 1:3-4).

దేవుడు తన కుమారుని నరావతారిగా, మన పక్షమున ప్రాయశ్చిత్త మరణమును అనుభవించుటకు, మనము జీవించునట్లు మరణములో నుండి తిరిగి లేచుటకు, మరియు మన మెస్సీయగా లేక క్రీస్తుగా పరలోకమునకు ఆరోహణమగుటకు పంపాడు అనునది లూకా సువార్త యొక్క కేంద్ర సందేశమైయున్నది. దీని కంటే ఉన్నతమైన మేలు మరియు దయ లేదు! కాబట్టి, ఈ సత్యములను తెలుసుకొనుటలో థియోఫిలాకు సహాయము చేయుటకు లూకా వ్రాసినప్పుడు, కొంత వరకైనా దేవుని దయను గూర్చి



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

తెలియపరచుట అతని ఉద్దేశ్యమైయుండెను. మరియు దీనిలో, ఈ పుస్తకము కొరకు ఆత్మ యొక్క నిబంధన ఉద్దేశ్యమును మనము చూడవచ్చు.

దీనిని పోలిన మరియు సూటైన విధానములో, యోహాను 20:30-31లో, క్రీస్తును తన సువార్త యొక్క ఉద్దేశ్యముగా ఉంచి అపొస్తలుడైన యోహాను కూడా దేవుని దయను ప్రస్తావించాడు. అతడు ఇలా వ్రాశాడు:

> యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20:30-31).

> తనకు ఎంతో విలువైన ఒక సేవకుని బాగుచేయమని ఒక శాతాధిపతి యేసును అడిగిన విషయమును మనము లూకా 7లో చదువుతాము, మరియు యేసు ఒక మాట పలుకగా ఆ సేవకుడు బాగుపడ్డాడు. అది జరిగిన వెంటనే, నాయీను గ్రామము వద్ద యేసు ఒక సమాధి ఊరేగింపుకు ఎదురువెళ్లుటను గూర్చి మనము చదువుతాము, అక్కడ తన కుమారుని యొక్క మరణమును బట్టి ఒక విధవరాలు బహుగా విలపించుటను ఆయన చూశాడు, మరొకసారి, ఒక్క మాట పలికి, యేసు ఆ యౌవ్వనుని మరణములో నుండి లేపాడు... కాబట్టి, ఇది యేసు ఎవరో చుపుతింది, కాని దేవుని రాజ్యము పునరుద్ధరణకు సంబంధించినది అని కూడా ఆయన చేసిన ఆశ్చర్యకార్యములు తెలియజేస్తాయి, ఈ సేవకుడు మరియు విధవరాలి కుమారుడు తమ కుటుంబములలోనికి పునరుద్ధరించబడ్డారు, స్వరూపములుగా వారు బాధ్యతలలోనికి పునరుద్ధరించబడ్డారు, వారు తిరిగి తమ పనులలోనికి వెళ్లగలిగారు, వారు దేవాలయమునకు తిరిగివెళ్లి దేవుని ఆరాధించగలిగారు, వారు మరొకసారి తమ సమాజములో తమ వంతు తోడ్పాటును ఇవ్వగలిగారు. కాబట్టి, యేసు చేసిన ఆశ్చర్యకార్యములు యేసు ఎవరో అని మాత్రమే చూపుటలేదుగాని, ఆయన గొప్ప కృపను మరియు దయను, పునరుద్ధరించు దయను కూడా చూపుచున్నాయి.
>
> డా. గ్రెగ్ పెర్రీ

యేసు చేసిన ఆశ్చర్య కార్యములు దేవుని దయకు ఉదాహరణలైయున్నాయి. ఆయన రోగులను మరియు కుంటివారిని బాగుచేశాడు. ఆయన ఆకలిగొనినవారికి ఆహారమునిచ్చాడు. ఆయన దయ్యములను పట్టినవారిని బాగుచేశాడు. ఆయన మృతులను లేపాడు. క్లుప్తంగా, దేవుని భూలోక రాజ్య ఆశీర్వాదముల ముందు రుచిని ఆయన ప్రజలకు ఇచ్చాడు. ఈ దయా కార్యములకు ప్రజలు యోగ్యులుకారు, మరియు

అనర్హులు, మరియు అనేక సందర్భములలో వాటిని పొందుకొనినవారు వాటి కొరకు అడుగనేలేదు. అవి స్వచ్ఛముగా దేవుని దయ, మంచితనము మరియు కనికరములో నుండి ప్రవహించాయి.

ఆయన కుమారుని ద్వారా కలుగు రక్షణలోనికి మనము ఆకర్షించబడునట్లు దేవుని దయను చూపుట యోహాను యొక్క ఉద్దేశ్యమైయుండినది. లేఖనమంతా పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపించబడెను అని మనము జ్ఞాపకము చేసుకున్నప్పుడు, ఈ వాక్యభాగము ఆత్మ యొక్క నిబంధన ఉద్దేశ్యముకు ఏ విధంగా మద్దతునిస్తుందో చూచుట అంత కష్టము అనిపించదు అని మనము జ్ఞాపకముంచుకోవాలి.

ఆత్మ యొక్క నిబంధన ఉద్దేశ్యమును కనుపరచు మూడవ రకమైన వాక్యభాగము మానవ స్వామిభక్తి మీద దృష్టిపెడుతుంది.

## మానవ స్వామిభక్తి

అనేకసార్లు, వ్రాయుట కొరకు బైబిలు రచయితలు తమ ఉద్దేశ్యములను వ్యక్తపరచినప్పుడు, వారు మానవ స్వామిభక్తిని ప్రస్తావిస్తారు. వారు తమ పాఠకులకు చరిత్రను గూర్చి తెలియజేయుటకు, లేక వారి జ్ఞానమును మరియు ఆనందమును పెంపొందించుటకు వ్రాయలేదు. ఆత్మ ప్రేరణ ద్వారా, తమ పాఠకులు దేవునికి విధేయులు కావాలని పురికొల్పుటకు వారు వ్రాశారు. రోమా 1:5లో పౌలు వ్రాసినట్లుగా:

> **ఈయన నామము నిమిత్తము సమస్త జనులు విశ్వాసమునకు విధేయులగునట్లు ఈయనద్వారా మేము కృపను అపొస్తలత్వమును పొందితిమి (రోమా. 1:5).**

మరియు 2 తిమోతి 3:16లో అతడు చెప్పినట్లు:

> **దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16)**

మనము నమ్మకముగా ఎలా ఉండాలో, దేవుని అర్హతలకు అనుగుణంగా ఎలా జీవించాలో బైబిలులో ఉన్న ప్రతి వాక్యభాగము మనకు బోధిస్తుంది. మరొక మాటలో, మానవ స్వామిభక్తి కొరకు మనము కలిగియున్న నిబంధన బాధ్యతను ప్రతి వాక్యభాగము మనకు బోధిస్తుంది. ఈ ఆలోచన ద్వితీ. 29:29లో కూడా చాలా స్పష్టముగా కనబడుతుంది, అక్కడ ఇలా వ్రాయబడియున్నది:

> **రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే మనము ఈ ధర్మశాస్త్ర వాక్యములన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు బయలుపరచబడినవి యెల్లప్పుడు మనవియు మన సంతతి వారివియునగునని చెప్పుదురు (ద్వితీయోపదేశకాండము 29:29).**

1 యోహాను 2:1లోని ఈ మాటలలో కూడా దానిని మనము చూస్తాము:

> నా చిన్నపిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను (1 యోహాను 2:1).

కొన్ని చోట్ల, హెచ్చరికలు చాలా విశేషముగా ఇవ్వబడినవి. ఉదాహరణకు, భవిష్యత్ దేవాలయము దేవుడిచ్చు విశేషతలను అనుసరించి నిర్మించబడుతుంది అను నిశ్చయతనిచ్చు ఉద్దేశ్యము కొరకు యెహెజ్కేలు 43:11 వ్రాయబడినది. మరియు 1 కొరింథీ. 5:11లో, క్రీస్తును నమ్ముచున్నాము అని చెప్పుకొనుచు, అనైతికముగా జీవించువారితో కొరింథులోని క్రైస్తవులు సంబంధములు పెట్టుకొనకుండా ఉండుటకు పౌలు వ్రాశాడు.

ఇప్పుడు, దేవుడు ఆయన సంఘము నుండి ఆశించు మానవ స్వామిభక్తి కేవలం బాహ్య విధేయత మాత్రమే కాదు అని మనము ఉద్ఘాటించాలి. లేఖనమందంతటా, నిజమైన నిబంధన నమ్మకత్వము నిజాయితీగలది మరియు హృదయపూర్వకమైనది అని, మరియు దేవుని ప్రేమ ద్వారా పురికొల్పబడుతుంది అని ఆత్మ స్పష్టము చేశాడు. ద్వితీ. 6:1-6లో ఉన్న మాటలను పరిగణించండి:

> ... మీకు బోధింపవలెనని మీ దేవుడైన యెహోవా ఆజ్ఞాపించిన ధర్మమంతయు అనగా కట్టడలు విధులు ఇవే ... నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను (ద్వితీ. 6:1-6).

ఈ వాక్యభాగములో మత్తయి 22:37లో యేసు ఉపదేశించిన వచనము — అనగా ఆయన “ముఖ్యమైన ఆజ్ఞ” అని పిలచినది — ఉన్నది. మరియు ధర్మశాస్త్రము మన హృదయముల మీద వ్రాయబడాలి అను ఆలోచనతో ఇది ముగుస్తుంది.

ప్రేమగల దేవుడు అనునది కేవలం ఒక భావన మాత్రమే కాదు,మరియు ఒక విధేయత విషయము మాత్రమే కాదు. దానిలో రెండూ ఉన్నాయి. అది దేవుని పట్ల నమ్మకత్వము మరియు స్వామిభక్తి అయ్యున్నది, మరియు ఆయన ఆజ్ఞలకు హృదయపూర్వక విధేయతలో వ్యక్తపరచబడినది. ద్వితీ. 11:13, మరియు 30:1-6; మరియు యెహోషువ 22:5 వంటి చోట్ల ప్రేమను గూర్చిన ఇలాంటి వివరణనే మనము కనుగొంటాము. యోహాను 14:15లో యేసు చెప్పిన మాటలు వినండి:

> మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు (యోహాను 14:15).

ఈ ప్రేరేపిత మానవ రచయితల ద్వారా పరిశుద్ధాత్మ సంఘముతో మాట్లాడుచుండగా, దేవుని కొరకు ప్రేమ అను ఆజ్ఞను మాత్రమే మనము పాటించాలని ఆయన ఎన్నడు ఉద్దేశించలేదు. బదులుగా, దేవుని



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

యెడల ప్రేమను వ్యక్తపరచుటకు కొనసాగింపుగా ప్రతి నిబంధన అవసరతను మనము అర్థము చేసుకోవాలని అయన ఆశించాడు.

> మనము ఆయనకు ఎందుకు విధేయత చూపుతున్నామో దేవుడు నిశ్చయముగ గమనిస్తాడు, మరియు మనము ఆయనను ప్రేమించుచున్నందు వలన మనము ఆయనకు విధేయత చూపాలని అయన నిజముగా ఆశించుచున్నాడు. ఒక వ్యక్తి ఇతరులకు విధేయత చూపుటకు కొన్ని కారణములు మాత్రమే ఉంటాయి. వాటిలో ఒకటి శిక్షింపబడతాము అను భయం; అనగా అవిధేయత వలన కలుగు పర్యవసానములను మనము అనుభవించుటకు ఆశించము... మరొక కారణము ఏమిటంటే, మనము విధేయత చూపిన యెడల మనము ఏదో ఒకటి సాధిస్తాము అనే, ఎంతో కొంత సంపాదించుకుంటాము అనే ఆలోచన... అయినను, మనము ఏ స్థాయిలో కూడా, మరిముఖ్యముగా మన రక్షణ విషయములో మనము సంపాదించుకున్నాము అను భావన మనము కలిగియుండాలని దేవుడు ఆశించడు. కాబట్టి, ఇది మనలను ప్రేమించుటకు పురికొల్పుతుంది, మరియు ప్రేమతో ఆయనకు విధేయులగునట్లు చేస్తుంది. యేసు ఈ విషయమును స్పష్టము చేశాడు. “మీరు నన్ను ప్రేమించినయెడల, నా ఆజ్ఞలు గైకొందురు. మీరు నన్ను ప్రేమించుచున్నారు కాబట్టి, నాకు విధేయులు కావాలని నేను కోరుచున్నాను” అని ఆయన చెబుతున్నాడు. ఎందుకంటే మీరు ప్రేమతో విధేయత చూపినప్పుడు, మీరు మీ గురించి మాత్రమే ఆలోచన చేయరు. భయముతో విధేయత చూపుట స్వార్థం అవుతుంది. లాభము సంపాదించుటకు విధేయత చూపుట స్వార్థం అవుతుంది. ప్రేమతో విధేయత చూపుట నేను ప్రేమించువానిని గూర్చినదైయుంటుంది, నా ప్రేమికుని గూర్చినదైయుంటుంది, నేను విధేయత చూపు వ్యక్తిని లేక నేను సేవించు వ్యక్తిని గౌరవించుట అయ్యుంటుంది. కాబట్టి, ప్రేమతో మనము దేవునికి విధేయత చూపినప్పుడు, అది నిజయముగా మన మీద నుండి దృష్టిని మళ్లించి, ఆయన మీదికి, ఆయన మంచితనము మరియు ఆయన గొప్పతనము మీదికి దృష్టిని మళ్ళిస్తుంది.
>
> డా. డాన్ లఫీఫ్

మనము ప్రస్తావించబోవు, లేఖనములో ఆత్మ యొక్క నిబంధన ఉద్దేశ్యమును కనుపరచు నాల్గవ మరియు చివరి రకమైన వాక్యభాగము నిబంధన పరిణామాలను ఉద్ఘాటిస్తుంది.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

## పరిణామాలు

మీకు జ్ఞాపకముంటే, దేవునితో నిబంధనలో ఉండుట యొక్క పరిణామాలలో విధేయత కొరకు ఆశీర్వాదములు మరియు అవిధేయత కొరకు శాపములు భాగమైయున్నాయి. నమ్మకమైన విధేయత ద్వారా దేవుని ఆశీర్వాదములను వెదకమని సంఘమును ప్రోత్సహించుట ద్వారా అనేక లేఖనభాగములు ఆత్మ యొక్క నిబంధన ఉద్దేశ్యమును కనుపరుస్తాయి. ఉదాహరణకు, దేవుని ప్రజలు విధేయత చూపుట ద్వారా ఆయన ఆశీర్వాదములను వెదకు ఉద్దేశ్యముతో దేవుని ఆజ్ఞలు ఇవ్వబడినవని ద్వితీ. 6:1-4 వంటి వాక్యభాగములు బోధిస్తాయి. ఐశ్వర్యము మరియు సఫలతలోనికి నడుపు విధేయతను కలిగించుటకు ధర్మశాస్త్ర గ్రంథము వ్రాయబడినది అని యెహోషువ 1:8 సెలవిస్తుంది. మోషే ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యములో, ఆయన ఆశీర్వాదములలో ఐశ్వర్యమును పొందు విధానమును, మరియు నిత్యముండు దావీదు వంశము యొక్క ఆశీర్వాదమును ఉత్పత్తిచేయు విధానమును బోధించుట భాగమైయున్నది అని 1 రాజులు 2:3, 4 బోధిస్తుంది. మరియు రోమా. 15:4లో క్రొత్త నిబంధనను గూర్చి పౌలు ఏమి వ్రాశాడో వినండి:

> ఏలయనగా ఓర్పువలనను, లేఖనములవలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడి యున్నవి (రోమా. 15:4).

ఇదే విధముగా, యోహాను 20:31లో, ప్రజలను యేసు ద్వారా నిత్య జీవము అను దేవుని యొక్క నిబంధన ఆశీర్వాదములోనికి నడిపించుటకు తాను సువార్తను వ్రాశాను అని యోహాను తెలిపాడు. మరియు 1 యోహాను 5:13లో, విశ్వాసులు తమ నిత్య జీవమును గూర్చి నిశ్చయతను పొందుకొనుటకు తాను వ్రాశానని అతడు చెప్పాడు.

దేవుని శాపములను గూర్చి హెచ్చరించుటకు లేఖనము కలిగియున్న ఉద్దేశ్యమును కూడా అది సూచిస్తుంది. ద్వితీయోపదేశకాండములో వ్రాయబడియున్న మాటలకు దేవుని ప్రజలు విధేయత చూపకపోతే, వారు ఆయన శాపములను అనుభవిస్తారు అని ద్వితీ. 28:58 బోధిస్తుంది. వారు ఆయన ఉగ్రతను తప్పించుకొనునట్లు దేవుని ప్రజలలో పశ్చాత్తాపమును కలిగించుటకు యిర్మీయా యొక్క ప్రవచన గ్రంథము వ్రాయబడినది అని యిర్మీయా 36:6, 7 సూచిస్తుంది. మరియు 1 కొరింథీ. 10:11, 12లో, పౌలు మరొకసారి పాత నిబంధన యొక్క ఉద్దేశ్యమును గూర్చి వ్యాఖ్యానిస్తూ, భవిష్యత్ తరముల వారు అవే తీర్పులను తప్పించుకొనుటకు గాను దేవుని యొక్క ప్రాచీన ప్రజలు ఎదుర్కొనిన సమస్యలు హెచ్చరికలుగా వ్రాయబడినవి అని తెలిపాడు.

మనము చూసినట్లుగా, లేఖనము నిబంధనా అనుసారమైనదిగా ఉన్నది. పరిశుద్ధాత్మ ఆయన నిబంధన సందేశమును నిబంధన జనులకు ఇచ్చుటకు ఆయన యొక్క ప్రతినిధులను ప్రేరేపించుట ద్వారా



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

అది ఇవ్వబడినదైయున్నది. మరియు ఆ సందేశమునకు మనము నమ్మకముగా ఉంటే, మనము ఆయన ఆశీర్వాదములను నిత్యము వరకు అనుభవిస్తాము.

ఆయన నిబంధన కృప మరియు లేఖనమును అనుగ్రహించుట దృష్ట్యా సంఘములో పరిశుద్ధాత్మ యొక్క దైవకృత కార్యమును మనము చూశాము కాబట్టి, మన చివరి ప్రధానమైన అంశమును గూర్చి మాట్లాడుటకు మనము సిద్ధముగా ఉన్నాము: తన నిబంధన సమాజమునకు ఆయన అనుగ్రహించు ఆత్మీయ వరములు.

## ఆత్మీయ వరములు

ఆత్మీయ వరములను గూర్చి లేక “ఆత్మ ఇచ్చు వరములను” గూర్చి క్రమబద్ధ వేదాంతశాస్త్రములో మనము మాట్లాడునప్పుడు, మన మనస్సులో ఈ విషయములు ఉంటాయి:

> ముఖ్యముగా సంఘమునకు ప్రయోజనమును చేకూర్చుటకు మానవుల యొక్క సామర్థ్యములను కలిగించు లేక బలపరచు పరిశుద్ధాత్మ శక్తి యొక్క వ్యక్తీకరణములు

కొన్ని ఆత్మీయ వరములు స్వాభావిక సామర్థ్యములను మరియు తలాంతులను పోలియుంటాయి కాబట్టి, అవి ఎవరికి ఉన్నాయో మరియు ఎవరికి లేవో ఎల్లప్పుడూ స్పష్టము కాదు. ఉదాహరణకు, ఒక వ్యక్తి స్వాభావికముగా మంచి బోధకుడు కావచ్చు, కాని మరొక వ్యక్తి పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మాత్రమే మంచిగా బోధించవచ్చు. ఇతర వరములు అద్భుతమైన రీతిలో ఉంటాయి, వీటిని అసాధారణమైన రీతులలో మాత్రమే వర్ణించవచ్చు. కాబట్టి ఇవి స్వాభావిక సామర్థ్యములుగాక ఆత్మీయ వరములు అని స్పష్టమవుతుంది. అయితే అన్ని సందర్భములలో, ఆత్మ వరము ద్వారా పరిశుద్ధాత్మ ఒక వ్యక్తి జీవితములో నుండి బలమైన దైవకృత కార్యమును సాధిస్తాడు.

ఆత్మీయ వరములను గూర్చిన మన చర్చ మూడు భాగాలుగా విభాగించబడుతుంది. మొదటిగా, మనము వాటి యొక్క ఉద్దేశ్యమును నిర్వచించుదాము. రెండవదిగా, లేఖనములో మనము వాటి యొక్క చరిత్రను సమీక్షిద్దాము. మరియు మూడవదిగా, వాటి యొక్క వర్తమాన ఉపయోగమునకు కొన్ని ఇవాంజెలికల్ పద్ధతులను విశదీకరిద్దాము. ముందుగా వాటి యొక్క ఉద్దేశ్యమును చూద్దాము.

## ఉద్దేశ్యము

కొంత సమయము క్రితం మనము ఆత్మీయ వరములను నిర్వచించినప్పుడు, "అవి ముఖ్యముగా సంఘము యొక్క ప్రయోజనము కొరకు మానవుల సామర్థ్యములను ఉత్పత్తి చేస్తాయి లేక బలపరుస్తాయి" అని మనము చెప్పాము. ఇది ఒక ప్రాముఖ్యమైన వ్యత్యాసము అయ్యున్నది. ఆత్మీయ వరములు ప్రధానముగా దేవునితో ఒక వ్యక్తి యొక్క అనుబంధమును బలపరచుటకు ఇవ్వబడలేదు.

ఆత్మ మన ద్వారా కార్యము చేయుచున్నప్పుడు, మనకు వ్యక్తిగతముగా కూడా ప్రయోజనకరముగా ఉంటుంది అను మాట వాస్తవమే. కాని ఒక వరము సంఘమునకు ప్రయోజనకరముగా లేని యెడల, అది అయితే దుర్వినియోగం చేయబడుతుంది, లేకపోతే అసలు అది ఆత్మీయ వరమే కాదు. వాస్తవానికి, లేఖనములో ఆత్మ వరములను గూర్చి ఒక వివరణాత్మకమైన బోధనను పొందు 1 కొరింథీ. 12-14లో ఇది పౌలు ప్రస్తావించిన ముఖ్య బిందువులలో ఒకటైయున్నది. 1 కొరింథీ 12:1-7లో పౌలు ఏమి వ్రాసాడో ఒకసారి చూద్దాము:

> మరియు సహోదరులారా, ఆత్మసంబంధమైన వరములనుగూర్చి మీకు తెలియకుండుట నాకిష్టము లేదు ... కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని ఆత్మయొక్కడే. మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే. అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది (1 కొరింథీ 12:1-7).

పౌలు వరములను, పరిచర్యలను మరియు కార్యములను సమానముగా చెప్పాడు, ఎందుకంటే ఆత్మీయ వరములు సంఘ పరిచర్య కొరకు దేవుడు మన ద్వారా చేయు కార్యములైయున్నవి. అవి "అందరి ప్రయోజనము కొరకు" అనగా సంఘము యొక్క ప్రయోజనము కొరకు ఇవ్వబడినవి.

1 కొరింథీ. 12:8-31లో, పౌలు ఆత్మీయ వరముల యొక్క ఉద్దేశ్యమును మరింత వివరముగా తెలియపరిచాడు. అతడు మానవ శరీరము యొక్క రూపకమును పరిచయం చేసి, ప్రతి శరీర భాగము ఇతర భాగముల మీద ఆధారపడి ప్రయోజనమును పొందుతుంది అని వివరించాడు. ఇదే విధముగా, సంఘములోని సభ్యులు కూడా ఒకే శరీరమైయున్నారు, కాబట్టి మనము ఒకరికొకరి వరముల నుండి ప్రయోజనము పొందుతాము. ప్రతి వ్యక్తికి ఏ వరములను ఇవ్వాలో ఆత్మ నిర్ణయిస్తాడు అని కూడా పౌలు తెలిపాడు. మానవ శరీరములోని ప్రతి భాగము ఒకే విధముగా ఎలా లేదో, అలాగే సంఘములో ఉన్న ప్రతి వ్యక్తికి ఒకే వరము ఇవ్వబడదు. కాబట్టి, మంచి వరములు గలవారు ఘనులు అని, లేక వరములు లేనివారు అల్పులు అని ఏ ఒక్కరు తలంచరాదు. వరములు అన్నీ సంఘమును కట్టు ఉద్దేశ్యముతో ఇవ్వబడినవి.

వాస్తవానికి, 26వ వచనములో, సంఘ శరీరములోని కొన్ని భాగములు ఒకదాని మీద ఒకటి ఎంత ఎక్కువగా ఆధారపడియున్నాయి అంటే, "ఒక భాగము బాధను అనుభవించినప్పుడు, ప్రతి భాగము బాధపడుతుంది," మరియు "ఒక భాగము ఘనపరచబడినప్పుడు, ప్రతి భాగము ఆనందిస్తుంది."

తరువాత 13:1-13లో, వరములు ఒకరి పట్ల ఒకరు కలిగియున్న ప్రేమ కొరకు ఉపయోగించని యెడల, అవి నిష్ప్రయోజనము అని అతడు బోధించాడు. అవి సంఘమును నిర్మించు వాటి ఉద్దేశ్యమును సాధించవు, మరియు వాటిని ఉపయోగించుచున్న వ్యక్తికి కూడా లాభమును చేకూర్చవు.

> మనకు తెలిసిన విధముగా మరియు కొరింథీయులకు తాను వ్రాసిన పత్రికలో అపొస్తలుడైన పౌలు సెలవిచ్చిన విధముగా, ఆత్మీయ వరములను సరియైన రీతిలో ఉపయోగించుట ఆ ఆత్మీయ వరములు క్రీస్తు శరీరమును — అనగా సంఘమును — కట్టుటకు ఇవ్వబడినవి అని గ్రహించుట అయ్యున్నది. మరియు 1 కొరింథీ 13లో పౌలు స్వయంగా, నేను మీకు ఉత్తమమైన మార్గమును చూపుతాను, అది ప్రేమని చెబుతున్నాడు. తరువాత అతడ ఇలా వివరిస్తూ కొనసాగాడు, ప్రేమ లేకుండా మీరు ఏమి చేయలేరు; వరములు నిష్ప్రయోజనమవుతాయి. కాబట్టి, దీని అర్థము ఏమిటంటే ప్రేమ ఆత్మీయ వరములన్నిటి ఐక్యముగా ఉంచు ఒక ప్రాముఖ్యమైన విషయముగా ఉన్నది, ఎందుకంటే ప్రేమ వారిని ఐక్యపరచినప్పుడు క్రీస్తు శరీరము ఆత్మీయ వరముల మీద నిర్మించబడగలుగుతుంది.
>
> — ప్రొ. ముమో కిసవు

ఇప్పుడు, పౌలు ప్రవచనము వంటి సంఘమును కట్టుటకు ఉద్దేశించిన వరములు, మరియు వ్యక్తిగత ప్రార్థనా భాషగా ఉపయోగించు భాషల వంటి వ్యక్తిగతముగా ఉపయోగించు వరముల మధ్య వ్యత్యాసము చూపాడని కొన్నిసార్లు ప్రజలు ఆలోచన చేస్తుంటారు. 1 కొరింథీయులకు 14:12లో అతడు ఈ విధంగా చెప్పాడు:

> మీరు ఆత్మసంబంధమైన వరముల విషయమై ఆసక్తిగలవారు గనుక సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగునిమిత్తము అవి మీకు విస్తరించునట్లు ప్రయత్నము చేయుడి (1 కొరింథీ. 14:12).

ఆరంభములో, కొన్ని వరములు సంఘమును కట్టుట కొరకు ఉద్దేశించబడలేదుగాని వాటిని పొందుకొను వ్యక్తిని కట్టుట కొరకు మాత్రమే ఇవ్వబడినవి అని పౌలు మాటలు సూచించుచున్నట్లు అనిపిస్తుంది. అయితే ఈ వచనము యొక్క విస్తృతమైన నేపథ్యములో, వ్యక్తిగత అనువర్తనముల కొరకు

ఇవ్వబడిన వరములను కూడా సంఘము యొక్క ప్రయోజనము కొరకు బహిరంగముగా ఉపయోగించాలని పౌలు ఉద్దేశించాడు.

ఉదాహరణకు, 1 కొరింథీ. 14:22లో, అవిశ్వాసులకు సూచకముగా సంఘములో భాషలను ఉపయోగించవచ్చు అని అతడు చెప్పాడు. మరియు 27, 28 వచనములలో సంఘ సభ జరుగు సమయములో ఎవరైనా బాషలను మాట్లాడితే, సంఘ ప్రయోజనము కొరకు ఆ భాషను అనువదించాలని కూడా అతడు చెప్పాడు.

ఇప్పుడు, విభిన్నమైన వేదాంతశాస్త్ర సంప్రదాయములు ప్రవచనమును, భాషలను మరియు ఇతర వరములను విభిన్నమైన రీతులలో అర్థము చేసుకుంటాయి. అయితే ఆత్మీయ వరములన్నిటి యొక్క ప్రాథమిక ఉద్దేశ్యము సంఘమును కట్టుట అని మనమంతా ఒప్పుకోవాలి.

ఆత్మీయ వరముల యొక్క ఉద్దేశ్యమును మనము నిర్వచించాము కాబట్టి, లేఖనములో వాటి యొక్క చరిత్రను ఇప్పుడు మనము చూద్దాము.

## లేఖనములో చరిత్ర

ఆత్మీయ వరములు మొదటిగా పాత నిబంధన దినములలో ప్రత్యక్షమయ్యాయి. యోసేపు కలలను అనువదించుటలో ఆత్మ అతనికి సహాయము చేశాడు అని ఆదికాండము 41 సూచిస్తుంది. దానియేలు 4 దానియేలును గూర్చి ఇదే విషయమును చెబుతుంది. మరియు అవును, పాత నిబంధన దేవుడు నియమించిన మరియు ఆయన ప్రజలతో మాట్లాడుటకు బలపరచబడిన ప్రవక్తలను గూర్చి ప్రస్తావిస్తుంది. పాత నిబంధన పాత్రలు కూడా కుష్టువ్యాధిని బాగుచేయుట మరియు మృతులను లేపుట వంటి ఆశ్చర్యకార్యములను మరియు స్వస్థలను చేయుటను మనము చూస్తాము. మరియు అన్ని సందర్భములలో పాత నిబంధన ఆత్మను ప్రస్తావించదుగాని, ఇవి ఆత్మీయ వరములైయున్నవి అని క్రొత్త నిబంధన స్పష్టము చేస్తుంది. ప్రవచనము, స్వస్థతలు మరియు ఆశ్చర్యకార్యములు అన్ని ఆత్మీయ వరములు అయ్యున్నవని రోమా. 12:6 మరియు 1 కొరింథీ. 12:28, 29 వంటి వాక్యభాగములు బయలుపరుస్తాయి.

అంతేగాక, పరిశుద్ధాత్మ కళాకారులకు అసాధారణమైన తలాంతులను మరియు సామర్థ్యములను అనుగ్రహించగా వారు మందిరమును నిర్మించారు అని, మరియు ఆయన కళాకారులకు బోధించాడు కూడా అని నిర్గమకాండములో అనేక చోట్ల ప్రస్తావించబడింది. వాస్తవానికి, బైబిలు ఆత్మీయ వరములను ఆపాదించు చరిత్రలోని మొట్టమొదటి ప్రజలు వీరే. నిర్గమ. 35:30-35ను వినండి, అక్కడ మోషే ఇలా సెలవిచ్చాడు:

> యెహోవా ... బెసలేలును పేరుపెట్టి పిలిచి ... ప్రజ్ఞా వివేక జ్ఞానములు కలుగునట్లు దేవుని ఆత్మతో వాని నింపియున్నాడు. అతడును ... అహోలీయాబును ఇతరులకు

> నేర్పునట్లు వారికి బుద్ధి పుట్టించెను. చెక్కువాడేమి చిత్రకారుడేమి నీలధూమ్ర రక్తవర్ణములతోను సన్న నారతోను బుటాపనిచేయువాడేమి నేతగా డేమిచేయు సమస్తవిధములైన ... పనులను చేయునట్లు ఆయన వారి హృదయములను జ్ఞానముతో నింపియున్నాడు (నిర్గమ. 35:30-35).

పరిశుద్ధాత్మ రాజులకు తమ రాజ్యములను పాలించుటకు మరియు నిర్వహించుటకు విశేషమైన తలాంతులను అనుగ్రహించాడు. ఉదాహరణకు, తనకు ఇవ్వబడిన కార్యమును పూర్తి చేయుటకు సౌలు రాజు పరిశుద్ధాత్మ నుండి బలమును పొందాడు. దీనిని మనము 1 సమూయేలు 10:10, మరియు 11:6లో చూస్తాము. మరియు 1 సమూయేలు 16:13, 14లో, దావీదు రాజు స్థానము కొరకు అభిషేకించబడినప్పుడు, దేవుడు సౌలు యొక్క ఆత్మీయ వరమును తీసివేశాడు, బదులుగా దావీదుకు వరమును అనుగ్రహించాడు. ఇందువలనే కీర్తనలు 51:11లో, బత్షెబతో పాపము చేసిన తరువాత దావీదు, తన యొద్ద నుండి పరిశుద్ధాత్మను తొలగించవద్దని దేవుని ప్రార్థించాడు. సౌలు పాపము చేసినందుకు దేవుడు సౌలు నుండి ఈ వరమును వెనుకకు తీసుకున్నాడు అని దావీదుకు తెలుసు. మరియు తాను పశ్చాత్తాపపడుట ద్వారా, తాను పొందుకొనిన ఆత్మీయ వరములను తనతో ఉంచుకొనుటకు దేవుడు అనుమతి ఇస్తాడు అని దావీదు నిరీక్షించాడు

పాత నిబంధనలో ఆత్మీయ వరములను గూర్చి ఇన్ని ఉదాహరణలు ఉన్న తరువాత కూడా, ఈ వరములు చాలా అరుదుగా ఇవ్వబడినవి అని గుర్తించుట చాలా ప్రాముఖ్యమైనదిగా ఉన్నది. తన కొరకు విశేషమైన పరిచర్య కొరకు దేవుడు పిలచినవారికి — అనగా ప్రవక్తలు మరియు రాజుల కొరకు — ఈ వరములు ప్రత్యేకించబడియుండేవి. అయినను, దేవుని నిబంధన సమాజములోని ప్రతి ఒక్కరు ఆత్మ వరమును పొందు దినము కొరకు పాత నిబంధన ఎదురుచూసింది. యోవేలు 2:28-29లో ప్రవక్త ఇలా వ్రాశాడు:

> తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మ రింతును; మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచన ములు చెప్పుదురు; మీ ముసలివారు కలలుకందురు, మీ యౌవనులు దర్శనములు చూతురు. ఆ దినములలో నేను పనివారిమీదను పనికత్తెలమీదను నా ఆత్మను కుమ్మరింతును (యోవేలు 2:28-29).

ఈ విషయములు “తరువాత” జరుగుతాయని యోవేలు చెప్పినప్పుడు, అవి “అంత్య దినములలో” లేక “అంత్యకాలములో” జరుగుతాయని అతడు ఉద్దేశించాడు. ఆ సమయమందు, దేవుడు తన పరలోక రాజ్యమును భూమి మీదికి తీసుకొనివచ్చినప్పుడు, ఆయన ప్రజలు ఆత్మీయ వరములను విరివిగా పొందుకుంటారు.

ఆత్మ వరములు కేవలం రాజులు మరియు ప్రవక్తల వంటివారికి మాత్రమే పరిమితము చేయబడవు. బదులుగా, దేవుడు తన ఆత్మను నిబంధన సమాజము అంతటి మీద కుమ్మరిస్తాడు. మరియు యేసు తన భూలోక పరిచర్య కాలములో రాజ్యమును ఆరంభించినప్పుడు ఖచ్చితముగా ఇదే జరిగింది.

> పాత నిబంధన కాలములు మరియు క్రొత్త నిబంధన కాలముల మధ్య పరిశుద్ధాత్మ వరముల మధ్య వ్యత్యాసము చూపుట పరిశుద్ధాత్మ సిద్ధాంతములో అత్యంత కష్టమైన ప్రశ్నలలో ఒకటైయున్నది. నా ఆలోచన ప్రకారం, పాత మరియు క్రొత్త నిబంధనలోని పరిశుద్ధాత్మ వరముల మధ్య భిన్నత్వము విషయములో బైబిలు వాటి పరిమాణము దృష్ట్యా వ్యత్యాసము చూపుట అత్యంత స్పష్టమైన బైబిలు బోధన అయ్యున్నది — మరియు అది మనకు ఎన్నో విషయములను చెప్పదుగాని, ఎంతో కొంత చెబుతుంది; కనీసం అది మనకు ఒక ధోరణిని ఇస్తుంది. మనము క్రొత్త నిబంధన దినములను గూర్చి మాట్లాడుతూ ఆత్మ కుమ్మరించబడుతుంది అని చెప్పుటకు "అరహ్" అను పదము ఉపయోగించబడిన యెషయా 32:15ను గూర్చి ఆలోచిస్తాము… లేక, పరిశుద్ధాత్మ అంత్య దినములలో, మెస్సీయ దినములలో, పునరుద్ధరణ మరియు పునరుజ్జీవన దినములలో పరిశుద్ధాత్మ కుమ్మరించబడుటను గూర్చి "షఫక్" అను క్రియాపదమును ఉపయోగించు మరింత సుపరిచితమైన వాక్యభాగమైన యోవేలు 2:28ను గూర్చి ఆలోచిస్తాము. హెబ్రీ భాషలో ఈ క్రియాపదములు పరిమాణమునకు సంబంధించినవైయున్నవి. అనగా "ఎక్కువ పరిమాణములో పోయుట" అని అర్థము. కాబట్టి, మనము పాత నిబంధన పరిశుద్ధాత్మ యొక్క కార్యమును మరియు క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ యొక్క కార్యమును మనము వ్యత్యాసపరచవలసియుంటే, మనము మరి ఎక్కువ దృష్ట్యా, మరి ఎక్కువ పరిశుద్ధాత్మ కార్యము దృష్ట్యా ఆలోచించాలి, మరియు పరిశుద్ధాత్మ అపారమైన పరిమాణములో కుమ్మరించబడినాడు కాబట్టి ఆయన విరివిగా పంచిపెట్టబడినాడు కూడా.
>
> — డా. రిచార్డ్ ఎల్. ప్రాట్, జూ.

పెంతెకొస్తు దినమున, యేసు పరలోకమునకు ఆరోహణమైన కొంత సమయము తరువాత, పరిశుద్ధాత్మ సంఘము అంతటి మీద కుమ్మరింపబడెను అని అపొ. 2 నివేదిస్తుంది. "అగ్ని జ్వాలల వంటి నాలుకలు" వారి మీదకు దిగిరాగా, వారంతా అన్య భాషలలో మాటలాడసాగిరి. తరువాత, అపొ. 2:16-18లో, అంత్య దినములను గూర్చి యోవేలు ప్రవక్త ఇచ్చిన ప్రవచనమునకు నెరవేర్పుగా ఇది జరిగినది అని అపొస్తలుడైన పేతురు స్పష్టముగా ప్రకటించాడు.

ఆ దినము మొదలు, ఆత్మీయ వరములు సంఘములోని ప్రతిఒక్కరికి ఇవ్వబడినవి. ఇప్పుడు, బైబిలు ఎన్నడును ఆత్మీయ వరముల యొక్క సంగ్రహమైన పట్టికను ఇచ్చుటకు ప్రయత్నించదు, మరియు కేవలం ప్రత్యక్షమైన వరములు మాత్రమే అర్హమైన వరములైయున్నవి అని అది అసలు చెప్పదు. అంతేగాక, రోమా. 12, 1 కొరింథీ. 12, మరియు ఎఫెసీ. 4 వంటి చోట్ల ఇవ్వబడిన వరముల యొక్క పట్టికల మధ్య భిన్నత్వములు ఉన్నాయి. అనగా ఆత్మ ఆ సమయమునందు చేయుచుండిన మరియు చేసిన ఉదాహరణలు మాత్రమే పట్టికలో ఇవ్వబడినవి అని ఇది సూచిస్తుంది. ఆత్మ చేయు కార్యముల చుట్టూ సరిహద్దులను పెట్టుటకు వారు ఉద్దేశించలేదు. అంతేగాక, ప్రస్తావించబడిన వరములలో చాలావరకు స్వభావములో సాధారణమైయున్నవి, కాబట్టి వాటి యొక్క వాస్తవిక వ్యక్తీకరణములను ఖచ్చితముగా నిర్ధారించుట అసాధ్యము అవుతుంది. ఫలితంగా, మానవులలో ఏ విధమైన సామర్థ్యమునైనా కలిగించు లేక బలపరచు దైవిక స్వాతంత్ర్యము పరిశుద్ధాత్మ కలిగియుండెను అని మనము ఆలోచించవచ్చు.

పరిశుద్ధాత్మ ఏ వరమునైనా ఇవ్వగలడు అని, లేక లేఖనములో ప్రస్తావించబడినవారికి మాత్రమే ఆయన వరములను పరిమితము చేస్తాడు అని మనము ఆలోచించినా, ఆయన ఉద్దేశ్యము మరియు చిత్త ప్రకారము ఆయన వరములను అనుగ్రహిస్తాడు అని మాత్రం మనమంతా సమ్మతించాలి. అవన్నీ ఆయన కృపా వ్యక్తీకరణములైయున్నవి. ఒక నిర్ణీత రీతిలోనే వాటిని పంచిపెట్టుటకు ఆయన బద్ధుడు కాడు. 1 కొరింథీ. 12:11లో ఇలా వ్రాస్తూ పౌలు ఈ విషయమును స్పష్టము చేశాడు:

> అయినను వీటినన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు (1 కొరింథీ. 12:11)

మరియు రోమా. 12:6లో కూడా అతడు ఇలాంటి విషయమునే వ్రాశాడు:

> మన కనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము (రోమా. 12:6).

ప్రతి విశ్వాసికి కనీసం ఒక ఆత్మీయ వరమును ఇచ్చుటకు పరిశుద్ధాత్మ సమర్పణ కలిగియున్నాడు అని బోధించునట్లు అనేకమంది వేదాంతవేత్తలు క్రొత్త నిబంధనను బోధిస్తారు. ఈ ఆలోచనకు యోవేలు 2:28 మాత్రమేగాక, రోమా. 12:6; ఎఫెసీ. 4:7; మరియు 1 కొరింథీ. 12:7, 11 కూడా మద్దతును ఇస్తున్నట్లు అనిపిస్తుంది. అయితే సంఘములో ఉన్న అవిశ్వాసులు కూడా ఆత్మీయ వరములను పొందుకోవచ్చు అను విషయము క్రైస్తవులను కొన్నిసార్లు ఆశ్చర్యపరుస్తుంది. సంఖ్యా. 22-24లో ప్రవక్తయైన బిలాము విషయములో ఇదే జరిగింది. బిలాము దేవుని ప్రజలను శపించుటకు ప్రయత్నించాడుగాని దేవుడు అతనిని ఆశీర్వదించునట్లు బలవంతము చేశాడు. మరియు క్రొత్త నిబంధన సంఘము విషయములో కూడా ఇదే వాస్తవమైయున్నది. ఉదాహరణకు, మత్తయి 7:21-23లో, ఆయన నామమున ప్రవచించినవారు,

దయ్యములను వెళ్లగొట్టినవారు, మరియు సూచిక క్రియలను చేసినవారు అనేకమంది నిత్య నాశనమునకు పాత్రులవుతారు అని యేసు సెలవిచ్చాడు. మరియు హెబ్రీ. 6:4-6లో ఉన్న ఈ హెచ్చరికను వినండి:

> **ఒకసారి వెలిగింపబడి, పరలోకసంబంధమైన వరమును రుచిచూచి, పరిశుద్ధాత్మలో పాలివారై, దేవుని దివ్యవాక్యమును రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయినవారు, తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువవేయుచు, బాహాటముగా ఆయనను అవమానపరచుచున్నారు గనుక మారుమనస్సు పొందునట్లు అట్టి వారిని మరల నూతనపరచుట అసాధ్యము (హెబ్రీ. 6:4-6).**

ఇక్కడ, తప్పిపోయినవారు "పరలోకసంబంధమైన వరమును రుచిచూచి," "పరిశుద్ధాత్మలో పాలివారై," "రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన"వారైయున్నారు అని రచయిత సెలవిచ్చాడు. ఇవి రక్షణను గూర్చిన ప్రస్తావనలు కాదుగాని, ఆత్మీయ వరములను అనుభవించుటను గూర్చిన ప్రస్తావనలైయున్నవి.

వాటిని పొందుకొను వ్యక్తి విశ్వాసి అయినా లేక అవిశ్వాసి అయినా, ఆత్మీయ వరముల యొక్క ఉద్దేశ్యము అందరి కొరకు ఒకటే అయ్యున్నది. సంఘమునకు ప్రయోజనకరముగా ఉండుట వాటి యొక్క ఉన్నతమైన ఉద్దేశ్యమైయున్నది. ఆత్మీయ వరముల యొక్క ఉత్తమమైన ఉపయోగము మన ఆత్మీయ జీవితములను బలపరచుకొనుట, లేక మనలను మానసికముగా లేవనెత్తుట, లేక సంఘములో ఇతరుల కంటే మనలను విశేషముగా చూపుట కాదు. భిన్నముగా, మనము ఇతరులను సేవించుట కొరకు పరిశుద్ధాత్మ మనకు వరములను అనుగ్రహిస్తాడు. మరియు మనము చేయగలిగినది ఎదుటవారి మూలముగా చేయుచున్నాము అని గుర్తెరిగి, వినయముతో వారిని మనము సేవించాలి.

ఇప్పటి వరకు వాటి ఉద్దేశ్యము మరియు లేఖనములో వాటి చరిత్ర దృష్ట్యా మనము ఆత్మీయ వరములను పరిగణించాము. ఇప్పుడు, వాటి యొక్క ప్రస్తుత ఉపయోగమును ఇవాంజెలికల్ క్రైస్తవులు అర్థము చేసుకున్న విధానమును చూద్దాము.

## ప్రస్తుత ఉపయోగము

మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, నేడు కూడా పరిశుద్ధాత్మ ఆత్మీయ వరములను అనుగ్రహించుటను కొనసాగించుచున్నాడు అని ఇవాంజెలికల్ క్రైస్తవులందరు నమ్ముతారు. ఆయన వాటిని విశ్వాసులందరికి అనుగ్రహిస్తాడు అని కూడా వారు సమ్మతించుచునట్లు అనిపిస్తుంది. అయితే ఆయన ప్రస్తుతము ఇచ్చు వరముల యొక్క — ముఖ్యముగా ఆశ్చర్యకరమైన వరముల యొక్క — స్వభావమును గూర్చి వారు భిన్నమైన అభిప్రాయములను కలిగియున్నారు. ఇక్కడ నిస్సందేహముగా ఆత్మ కార్యములైన

వరములు మన మనస్సులో ఉన్నవి, ఎందుకంటే అవి స్వాభావిక మానవ సామర్థ్యములను మరియు తలాంతులను ప్రతిబింబించవు. ఉదాహరణకు, ఆశ్చర్య కార్యములు, స్వస్థత, మృతులను లేపుట, కలలు, అన్యభాషలు, భాషలను అనువదించుట, ప్రవచనము, జ్ఞానము మరియు వివేకముతో కూడిన సందేశములు, మరియు ఇవాంజెలికల్ వివాదములలో ఉన్న ఇతర ఉదాహరణలు అన్నీ.

సాధారణంగా, ఈ వరములకు ఇవాంజెలికల్ అభిప్రాయములు అయితే పూర్తిగా అంతరించిపోయాయి, మరియు విరివిగా ప్రచలితమైయున్నాయి అను శ్రేణి మధ్య ఉంటాయి. వర్ణమాల యొక్క అంతరించిపోయాయి అను మూలన, ఈ అద్భుతమైన వరములు చరిత్రలో ఆరంభ యుగమునకు చెందినవి, మరియు ఆ ఆరంభ యుగములోనే ఆగిపోయాయి అని వాదిస్తారు. కొంతమంది ఆ ఆదిమ యుగమును అపొస్తలులు జీవించిన కాలము అని చెబుతారు. అపొస్తలుల యుగము యేసు క్రీస్తును గూర్చిన బోధనలు సత్యములు అని నిర్ధారించు, మరియు సంఘమును స్థిరపరచు కాలముగా వారు పరిగణిస్తారు. ఈ అభిప్రాయము కొంత వరకు ఎఫెసీ. 2:20ను ఉపయోగిస్తుంది, అక్కడ సంఘము ఇలా కట్టబడియున్నది అని వ్రాయబడియున్నది:

> అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు (ఎఫెసీ. 2:20).

అద్భుతమైన వరములు పునాదులను వేయుటకు ఉపయోగపడినవి అని వీరు నమ్ముతారు. అవి క్రొత్త నిబంధన సంఘము ముందుగా స్థాపించబడుతు, ఇశ్రాయేలు నుండి పేరు చేయబడిన అపొస్తలులు మరియు ప్రవక్తల కాలమునకు మాత్రమే చెందినవిగా ఉన్నాయి.

అంతరించిపోయినవి అని చెప్పు వీరి దృష్టిలో, సువార్త మరియు అపొస్తలుల అధికారమును ఆమోదించు ఉద్దేశ్యముతో మాత్రమే ఈ వరములు వ్యక్తపరచబడినవి. ఇవి ఒకసారి ఆమోదించబడిన తరువాత, ఆత్మ ఈ వరములను ఇచ్చుట ఆపివేశాడు. కొంత మంది ఈ కాలము చివరి అపొస్తలుని యొక్క మరణముతో, అనగా మొదటి శతాబ్దము యొక్క చివరిలో యోహాను మరణముతో ముగిసింది అని కొందరు అంటారు. ఇతరులు ఈ పునాదుల కాలమును మరికొంత — అనగా క్రీ.శ నాల్గవ శతాబ్దములో లేఖనము యొక్క ప్రామాణిక గ్రంథము అధికారికముగా నిర్ధారించబడిన కాలము వరకు — పొడిగిస్తారు.

వర్ణమాలలో కొనసాగింపు వైపున, అద్భుతమైన వరములన్నీ సంఘ యుగము అంతటి కొరకు ఇవ్వబడినవి, మరియు యేసు తిరిగివచ్చు వరకు ఆగిపోవు అని సాధారణంగా వాదించుట జరుగుతుంది. క్రొత్త నిబంధన కాలము నుండి, విశ్వాసులందరికి అద్భుతమైన వరములన్ని అందుబాటులో ఉన్నవి అని కొందరు కొనసాగింపువాదులు వాదిస్తారు. సామన్య క్రైస్తవ అనుభవములో కనీసం భాషలు మాట్లాడుట అను అద్భుతమైన వరము ఉండాలని కొందరు నమ్ముతారు. మరియు భాషలు మాట్లాడనివారు అసలు రక్షణ పొందినవారు కాదు అని కొందరు చెబుతారు. అయితే పరిశుద్ధాత్మకు నచ్చిన విధముగా ఎప్పుడైనా ఎక్కడైనా అద్భుతమైన వరములను ఇచ్చు స్వాతంత్ర్యమును ఆయన కలిగియున్నాడు అని ఎక్కువమంది

నమ్ముతారు. అపొస్తలుల కాలము గడచిపోయినది కాబట్టి ఆయన ఆ వరములను ఆపివేయవలసిన అవసరతలేదు అని వారు ఉద్ఘాటిస్తారు. క్రీస్తు తిరిగివచ్చినప్పుడు యుగాంతములో మాత్రమే అద్భుతమైన వరములు ముగింపునకు వస్తాయని ప్రస్తావించు ఒక లేఖన భాగమును మాత్రమే వారు ఎత్తిచూపుతారు. 1 కొరింథీయులకు 13:8-10లో పౌలు వ్రాసినట్లుగా:

> ప్రవచనములైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచి పోవును; జ్ఞానమైనను నిరర్థకమగును; మనము కొంత మట్టుకు ఎరుగుదుము, కొంతమట్టుకు ప్రవచించుచున్నాము గాని పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానిది నిరర్థకమగును (1 కొరింథీ. 13:8-10).

పూర్ణమైనది అయితే యేసు అయినా కావచ్చు, లేక ఆయన రాకడ యందు మనము పొందు మహిమ స్థితి అయినా కావచ్చు అని కొనసాగింపు అభిప్రాయము వాదిస్తుంది. ఏది ఏమైనా, ప్రవచనము, భాషలు మరియు జ్ఞానము అప్పటి వరకు కొనసాగుతాయి.

> పరిశుద్ధాత్మ వరములు మరి ముఖ్యముగా మరింత నాటకీయమైన భాషలు, స్వస్థత, ప్రవచనము, విమోచన వంటి వరములు నేడు కొనసాగుచున్నాయా లేదా అనునది నేడు చర్చనీయాంశముగా ఉన్నది… అవి నేడు కూడా ఉన్నాయా లేదా అనునది ప్రశ్న అయ్యున్నది. ఆ వరములు నేటి కొరకు ఇవ్వబడలేదు అనుటకు బైబిలు ఆదారమును చూపుటకు ఇష్టపడు ఎవరినైనా నేను ఆహ్వానించగోరుచున్నాను. అనగా, అవన్నీ మరిన్ని వరముల సమూహములో భాగమైయున్నవి, కాబట్టి ప్రసంగము, నిర్వహణ, బోధన వంటి వరములు నేడు కూడా ఉన్నాయి అని మనము సమ్మతిస్తాము అని నేననుకొనుచున్నాను. అలాంటప్పుడు, ఆ వరములు ఎందుకు భిన్నమైనవి? కొన్నిసార్లు ఇలాంటి సందర్భములో 1 కొరింథీ. 13ను ఉల్లేఖిస్తారు, మరియు దీనిని గూర్చి చేసిన ప్రసంగములను నేను విన్నాను, పూర్ణమైనది వచ్చినప్పుడు ఇలాంటివి, ప్రవచనములు మొదలగునవి అంతరించిపోతాయి అని చెబుతుంటారు. మరియు ఇక్కడ పరిపూర్ణమైనది పరిపూర్ణమైన దేవుని వాక్యమైయున్నది… అది యుగాంతమునందు క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమి మీద మనము పొందు జీవితములో కలుగు నిజమైన పూర్ణత అయ్యున్నది. కాబట్టి, ఈ వరములు నేడు కూడా కొనసాగుచున్నవి అనుటకు ప్రతి కారణము ఉన్నదని నా ఆలోచన.
>
> — డా. జెఫ్రీ జే. నిహాస్



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

అవును, ఈ వర్ణమాల యొక్క రెండు వైపుల మధ్య, ఆగిపోవుట మరియు కొనసాగుట ఆలోచనలు కలిగియున్న విభిన్నమైన దృష్టికోణములు ఉన్నాయి. అద్భుతమైన వరములు కొనసాగవచ్చు అని కొందరు నమ్ముతారు, కాని అవి చరిత్రలో చాలా అరుదుగా కనిపించాయని కొందరు నమ్ముతారు. కొన్ని అద్భుతమైన వరములు కొనసాగుచున్నవిగాని, అవి అద్భుతమైనవిగా ఉండకుండా సవరించబడినవి అని ఇతరులు నమ్ముతారు. ఉదాహరణకు, ప్రవచనము ఇప్పుడు కేవలం ప్రసంగము మరియు బోధకు మాత్రమే పరిమితము చేయబడిందిగాని, దేవుని యొద్ద నుండి విశేషమైన ప్రత్యక్షతను పొందుట దానిలో భాగము కాదు అని కొందరు చెప్పవచ్చు.

అద్భుతమైన వరములను గూర్చి మనము ఏ అభిప్రాయమును కలిగియున్నా, బైబిలును ఉద్ఘాటించు, ఇవాంజెలికల్ క్రైస్తవులు కలిగియున్న నమ్మకముల శ్రేణిని మనము జ్ఞాపకముంచుకోవాలి. సంఘమును కట్టుటకు ఆత్మ మనకు వరములను అనుగ్రహించియున్నాడు. కాబట్టి, వరములను గూర్చి మనము కలిగియున్న అభిప్రాయములను ఒకరిని ఒకరు కించపరచుకొనుటకు ఉపయోగించకుండా మనము జాగ్రత్త వహించాలి.

## ముగింపు

సంఘములో పరిశుద్ధాత్మ యొక్క దైవకృత కార్యమును గూర్చిన మన పాఠములో, మనము మూడు విషయములను విశదీకరించాము. పాత మరియు క్రొత్త నిబంధనలలో ఆత్మ యొక్క నిబంధన కృపను మనము చూశాము. ప్రేరణ, సందేశము మరియు ఉద్దేశ్యము దృష్ట్యా మనము ఆయన ఇచ్చిన లేఖనము అను బహుమానమును పరిగణించాము. మరియు వాటి యొక్క ఉద్దేశ్యము, లేఖనములో చరిత్ర, మరియు పస్తుత ఉపయోగము మీద దృష్టిపెడుతూ ఆత్మీయ వరములు పరిగణించాము.

ఈ పాఠములో మనము చూసినట్లు, పరిశుద్ధాత్మ యొక్క దైవకృత కార్యములలో చాలా వరకు క్రీస్తు సంఘమునకు ఉద్దేశించబడినవైయున్నవి. ఆయన విశ్వాసులను ఆశీర్వదించు విధానములను గూర్చి మనము ఎక్కువగా ఆలోచిస్తుంటాము, మరియు ఆ ఆశీర్వాదములను గూర్చి తరువాత పాఠములో మనము చూద్దాము. అయితే ఆయన నిబంధన సమాజము అంతటి మీద ఆయన అమోఘమైన కృపను చూపుతాడు అని తెలుసుకొనుట కూడా చాలా ప్రాముఖ్యమైయున్నది. భూమి మీద పరిశుద్ధాత్మ యొక్క కార్యము వ్యక్తిగత పాపులను పాపము యొక్క పరిణామములను నుండి విమోచించుట మాత్రమే కాదు. అది దేవుని ప్రజలను కట్టి, బలపరచి, ఆయన రాజ్యమును లోకమంతటా వ్యాపింపజేయునట్లు వారిని పురికొల్పుట అయ్యున్నది.